


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

శుక్రవారం, 27 ఫిబ్రవరి 2026

పేజీలు 13


హంద్రీనీవా - పీఏబిఆర్ కాలువల్ని

# అనుసంధానం చేయండి



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

**సాగునీటి సమస్యలపై మరోసారి వాణి వినిపించిన పరిటాల సునీత**

**హంద్రీనీవా ద్వారా పలు చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి**

రామగిరి మేజర్ న్యూస్ : హంద్రీనీవా-పీఏబిఆర్ కాల్వ లను అనుసంధానం చేసి నిర్దేశిత చెరువులకు సాగునీ రు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. గురువారం

3

శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టును

# జిల్లా పరిషత్ నుంచి తొలగించండి..

**ఎమ్మెల్యే పల్లె సింధూర..**



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి, మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ లో కొనసాగుతున్న శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ ను జిల్లా పరిషత్ నుంచి తొలగించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే

3

టిడ్కో ఇళ్లకు

# నిధులు కేటాయించండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మున్సిపాల్టీలో అర్ధాంతరంగా ఆగిపోయిన టిడ్కో ఇళ్లకు నిధులు కెటాయిం చాలని గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కోరినట్లు ఎమ్మె ల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రూ.64.81 కోట్ల వ్యయంతో టిడ్కో బహుళ అంతస్తుల గృహసముదాయ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఇదివరకే రూ.40 కోట్ల మేర ఖర్చు పెట్టి 70 శాతం నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. మిగిలిన నిధులు కెటాయించి, పూర్తి చేయగలిగితే 1008 మంది పేద కుటుంబాలకు నివాసం కల్పించిన వారమవుతా మన్నారు. కావున సంబంధిత మంత్రి వచ్చే దసరా నాటికి గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలకు ఉపక్రమించాలని ఆయన కోరారు.

నేటి అంకురార్పణతో

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**పక్షం రోజుల పాటు వైభవంగా జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు**

**స్వామి వారి దర్శనం లక్షలాదిగా తరలిరానున్న భక్తులు**

**ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు**

బ్రహ్మోత్సవాలలో స్వామివారు తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనం కల్పించడం కోసం సాక్షాత్తు ఆ మహావిష్ణుమూర్తి సమకూర్చిన వాహనాలలో స్వామివారు విహరిస్తూ ఒక్కో రోజు ఒక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు.

కదిరి, మేజర్ న్యూస్

దక్షిణ భారతదేశంలోని శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు 15 రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి.

04





# 195 చెరువులను నింపే ప్రక్రియకు ప్రాధాన్యత..

**-జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా పుట్టపర్తి నియోజకవర్గం లోని 195 చెరువులను నింపే ప్రక్రి యను ప్రాధాన్యతగా తీసుకున్నట్టు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం పుట్టపర్తి-జానకంపల్లి గ్రామాల మధ్య కల హంద్రీనీవా కాలువ పనులు, పంప్ హౌస్ లను హంద్రీనీవా సుజల స్రవంతి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హంద్రీనీవా కాలువ 344. 90 కిలోమీటర్ వద్ద పనులను హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజ్ స్వరూప్ కాలువ వెడల్పు, నీటి సామర్థ్యం, ప్రవాహ వేగంపై కలెక్టర్ కు వివరిం చారు. 343.250 కిలోమీటర్, రెగ్యులేటర్ వద్ద పనులను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 193 చెరువు లకు నీరు అందించే పనులను యుద్ధ ప్రాతిపది కన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జానకంపల్లి వద్ద ఉన్న పంపు హౌస్-3, యార్డ్ పనులను తనిఖీ చేసి అక్కడ ఉపయో గిస్తున్న పైపులు, వాటికి వేస్తున్న కోటింగ్ పెయింట్ యొక్క మందం, ఇతర నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పనులలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులను ఆదేశిం చారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హెచ్ఎన్ఎస్ ఎస్ ఈఈ గిరిధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**వైభవం**

# శ్రీ చంద్రమౌళీశ్వరుడి బ్రహ్మారథోత్సవం

**పోటెత్తిన భక్తజనం...**

**విద్యుత్ దీపాలంకరణలో నూతన శోభను సంతరించుకున్న గవి మఠ ప్రాంగణం**

08

నా ఆధార్.. నా ఇష్టం..2




# ఎవరు ఆ బాస్?

అనుమతులు ఇవ్వకపోయినా.. ఎలా అపార్ నమోదు చేస్తున్నారు..

డీఈవో.. ఎంఈఓ.. హెచ్ఎంల అనుమతి తీసుకోకుండా ప్రైవేట్ షాపులలో ఎలా నమోదు చేస్తారు..

**యుఐడిఏఐ ఏం చేస్తున్నట్టు..?**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అపార్.. కార్డు ప్రతి విద్యార్థికి తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా నేపథ్యంలో




ఇప్పుడు అదే అపార్ కొన్ని ఆధార్ కార్డు సెంటర్ల నిర్వాహకులకు కాసుల కురిపిస్తు న్నాయి. వాస్తవానికి ఉన్న నిబంధనలను పక్కనపెట్టి..

03

## ఎవరు ఆ బాస్..?

**ఒక ఐడి పొంది రెండు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈ విధంగా అనంతపురం నగరంలోనే కాదు జిల్లాలోని పలు పట్టణాల్లో కూడా ఈ ప్రక్రియ జరుగుతుంది. ఒక ఐడి తో రెండు మూడు కేంద్రాలను నిర్వహించడం క్రైమ్ అని తెలిసినా.. యు ఐ డి ఏ ఐ ఏం చేస్తున్నట్టు..? అయితే ఆధార్ కేంద్రాల నిర్వహణ.. దుర్వినియోగం.. లో ఎవరు ఆ బాస్.. పక్క ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

## ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీలో
# అదనపు వసూళ్లు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీలో భాగంగా సిలిండర్ కు రూ. 50లు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. రూ. 925 లకు డెలివరీ ఇవ్వవలసి ఉండగా అదనంగా రూ. 50లు వసూలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. వినియోగదారులకు ఇంటింటికీ గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే సమయంలో సిలిండర్ తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా ఎలాంటి తూకం వేయకుండా కేజీల కొద్దీ తక్కువగా ఉంటుందని వినియోగదారుల ఆరోపిస్తున్నారు. నెల రోజుల కిందట బొమ్మనహాల్ మండలంలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే వాహనం తూనిక కొలత అధికారులు నెల క్రిందట దాడులు నిర్వహించి, సిలిండర్ తూకం చేసే త్రాసు లేకపోవడంతో వారికి జరిమానా విధిస్తూ, కేసు నమోదు చేశారు. ఇంటింటికి వెళ్లి సిలిండర్ ఇవ్వవలసి ఉండగా ఒక చోట వాహనం నిలబెట్టి పంపిణీ చేస్తున్నారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డోర్ డెలివరీ ఎక్కడ పంపిణీ చేయడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అదనపు వసూళ్లు, సిలిండర్ లో గ్యాస్ తక్కువ, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నరసాపురం వ్యక్తికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన తమ్మన్నకు ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో వైద్యశాలలో చికిత్స పొందడంతో ఆర్థిక ఇబ్బంది పడడంతో తమ పరిస్థితిని మంత్రికి తెలపడంతో, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో సీఎంఆర్ఎఫ్ 1,13,403 రూపాయలు చెక్కును ఆర్థిక మంత్రి సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు (అనంతపురం వారి స్వగృహములో) వారి చేతులమీదుగా అందించడం జరిగింది. తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి రావడంతో తిమ్మన్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసాపురం మురళి, జనసేన వై మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనికి పోవాలంటే...
## నాకు డబ్బులు ఇవ్వాలి.



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉపాధి హామీకి పనికి పోవాలంటే ముందు నాకు ప్రతి బిల్లుకు డబ్బులు ఇవ్వాలి లేదా పనికి వెళ్ళకూడదు అంటూ మమ్మల్ని డిమాండ్ చేస్తున్నారంటూ ఎస్సీ కాలనీకి చెందిన ఉపాధి హామీ కూలీలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఎస్సీ కాలనీకి చెందిన కుటుంబాలు ఉపాధి హామీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం మని, ఉపాధి హామీ పనిపై ఆధారపడి పట్టణాలకు వలస వెళ్లకుండా ఉన్నామని, స్థానిక కాపురస్తుడైన వన్నూరు స్వామి అనే వ్యక్తి గత మూడు నెలల నుండి మీరు ఉపాధి హామీ పనికి వెళ్లాలి అంటే ముందు నాకు ప్రతి బిల్లుకు 20వేలు రూపాయలు ఇవ్వాలని లేదా పనికి వెళ్ళకూడదు అంటూ మమ్మల్ని డిమాండ్ చేస్తూ బెదిరిస్తున్నాడని, ఇందులో కొంతమందిని ఆర్టిపి కింద వేధిస్తున్నాడని, మాకు పని లేకపోతే మేము పట్టణాలకు వలస వెళ్లాల్సి ఉంటుందని కానిస్టేబుల్ మోహన్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో అంగడి శ్రీరాములు, బైనే నారాయణస్వామి, తిమ్మన్న, రాము, లోకేష్ రామాంజనేయులు, దొనతిమ్మ, తిప్పేస్వామి తదితరులు ఉన్నారు.

## రూ.5 కోట్లతో బెంగళూరు రోడ్డు పనులకు భూమి పూజ

హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వాల్మీకి సర్కిల్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు రోడ్డుకు మధ్యలో సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ ను కొత్తగా నిర్మాణం చేయుటకు గురువారం మునిసిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైనరూ .92.50 కోట్లలో భాగంగా ఐదు కోట్ల రూపాయలతో వాల్మీకి సర్కిల్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు రోడ్డు మధ్యలో డివైడర్స్ సెంటర్ లైటింగ్ కు కొత్త నిర్మాణ పనులు ప్రారంభించామని పనులు పూర్తి అయిన తరువాత బెంగళూరు రోడ్డు నూతన శోభతో కళకళలాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



వెంకటేష్, 13 వ వార్డు కౌన్సిలర్లు ఆర్.సునీతరెడ్డి , 18 వ వార్డు సతీష్ కుమార్, 25 వ వార్డు రాఘవేంద్ర,23 వ వార్డు ఆయుబ్,అన్వర్,దుర్గా నవీన్, విజయలక్ష్మి, అమరనాథ్, డైమండ్ బాబా, వాసు, సురేష్ నాయక్, సంధ్యా రాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



రాతి గుండు విజేత గోసానిపల్లి అర్జున్










యాడికి, మేజర్ న్యూస్ : శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జెసి ఫ్యామిలీ మరియు గ్రామ పెద్దలు, భక్తాదులు ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణం నందు రాతిగుండు పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పోటీల యందు విజేతగా నిలిచిన గోసానిపల్లి అర్జున్ కు మొదటి బహుమతిని దాతలు టీడీపీ నాయకులు దేరంగుల నాగ శేఖర్ మరియు మధురాజు కలసి 10వేల రూపాయలు మొదటి బహుమతిగా అందజేయడం జరిగినది. రెండవ బహుమతి విజేత గా నిలిచిన బళ్లారి జిల్లా కప్పగల్లు కర్ణకు విశ్వం 6000రూపాయలు రెండవ బహుమతి అందజే యడం జరిగినది. మూడో బహుమతి విజేతగా నిలిచిన చిన్న మల్కాపురం రాఘవకు మూడో బహుమతి దాత టిడిపి నాయకులు నంద్యాల రంగస్వామి 4వేల రూపాయ లు అందజేయడం జరిగినది. బహుమతులు అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు గరిడి శివన్న, జనసేన మండల కన్వీనర్ సునీల్, టీడీపీ మండల కార్యదర్శి దాసరి రామచంద్ర, వెంకటస్వామి, గుండా నారాయణ స్వామి, పూల తోట రవి, యల్లపు రమణ, జనసేన కార్యదర్శులు మధు ఆచారి, నాగ భూషణం, పప్పు వెంకటేష్, శివ కోటి, రుద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన మండల సర్వసభ్య సమావేశం...!






## వారికిచ్చే ప్రాధాన్యత ప్రజా ప్రతినిధులకు ఎందుకు ఇవ్వడం లేదో...?

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల సర్వసభ్య సమావేశం వివాదాస్పదంగా ముగిసింది.బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేయడం జరిగింది.గురువారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంనకు ఎంపీపీ యోగేశ్వరి,ఎంపీడీఓ భాస్కర్ ,డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ ,రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ పాల్గొనడం జరిగింది. అయితే మండల సర్వసభ్య సమావేశం కాస్త వివాదాస్పదంగా మారింది. గతంలో ఉన్న ఎంపీడీఓలు ప్రజా ప్రతినిధులను,ఎంపీటీసీలు,సర్పంచులను గౌరవప్రదంగా చూసుకుంటూ మండల సర్వసభ్య సమావేశానికి గౌరప్రదంగా ఆహ్వానించేదని అందుకు సభ నిండుగా ఉంటూ సర్వసభ్య సమావేశం నడిచేదని ఇప్పుడున్న ఎంపీడీఓ ఎంపీటీసీ సభ్యులను సర్పంచులను గౌరవించక పోవడంతోనే వారు మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా ఉన్నారని టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు బహిరంగంగానే సమావేశంలో తెలియజేశారు.ప్రజా ప్రతినిధులు వారంతా ఆ పంచాయతీ ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని వారికి ఇచ్చే గౌరవం వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అయితే మండల సర్వసభ్య సమావేశంలో మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు మాత్రమే హాజరుకావాల్సిన సర్వసభ్య సమావేశానికి ఎంపీడీఓ ఓ పార్టీ కన్వీనర్ ని ఎలా పిలుస్తారని సోషల్ మీడియాలో ఇది కాస్త వైరల్ అవుతుంది. ఏది ఏమైనా శింగనమల మండలం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. సర్వసభ్య సమావేశానికి 6 మంది వైసీపీ ఎంపీటీసీలు ఒక ఇండిపెండెంట్ ఉల్లికల్లు ఎంపీటీసీ మొత్తం ఎడు మంది వుండటంతో సమావేశం నిర్వహించడం జరిగింది.సర్పంచులు చాలావరకు ఎవరు హాజరు కాలేదు.సమావేశాలలో ప్రజా సమస్యలు తెలియజేస్తే అవి పరిష్కారం కాకపోవడంతోనే ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరుకాకడం లేదని విమర్శలు వస్తున్నాయి.ఎంతసేపు ఉన్న మండల అభివృద్ధికి పాటుపడవలసిన అధికారి సమయపాలన పాటించకపోవడం ప్రజా ప్రతినిధులను నిర్లక్ష్యంగా చూడడం అంతా అధిష్టానమేనని శంకు లో నుంచి వస్తేనే నీరు తీర్థం అవుతుందని నాకు అంతా తెలుసునని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని నాకు ఫలానా ఎమ్మెల్యే తెలుసునని ఫలానా మంత్రి తెలుసునని ఫలానా వారు నా శిష్యులేనని చెప్పడం తప్పా చేసిందేమి లేదని కొంతమంది ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు,సర్పంచులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందుకనే టిడిపి పార్టీకీ చెందిన కొందరు ఎంపీటీసీ మరియు సర్పంచులు కూడా సర్వసభ్య సమావేశాలుకు హాజరు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి అధికారులపై మరి ఎందుకు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదని గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఎవరూ ఇలా ప్రవర్తించలేదని ప్రజాప్రతినిధులే బహిరంగంగా తెలియజేస్తున్నారు. కొంతమందికి ఎటువంటి సంబంధం లేకపోయినా ఎంపీడీఓ ఆఫీస్ కార్యాలయంలో హల్చల్ చేస్తూ వస్తున్నారు.వారితో ఈ అధికారికి ఎమిటి సంబంధం అని ముఖ్య సమావేశాలు నిర్వహిస్తున్న ఆ సమావేశాలలో కూర్చుంటూ అభివృద్ధికి కాస్త అడ్డుపడుతున్నారని విమర్శలు ఉన్నాయి .వారిని నిరోధించడంలో కూడా ఆ అధికారి నిర్లక్ష్యం వహించడంతోపాటు వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంపై కొంతమంది ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.అయితే ఇంత వరకు ఎన్నిమార్లు అడిగినా తరిమెల అభివృద్ధికి ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని తరిమెల ఎంపీటీసీ గవ్వల రమేష్ మండిపడటం జరిగింది.ఈ సమావేశంలో ఏఓ అన్వేష్ కుమార్ ,ఉద్యానశాఖ అధికారి శైలజా,ఎంఈఓ నరసాంహరాజు మరియు వివిధశాఖల అధికారులు ఎంపీటీసీలు రఘునాథ రెడ్డి,మురార్జీ, ఉమాదేవి, సన్న జయ్యన్న,గవ్వల రమేష్ ,సునీత,యోగేశ్వరి, సర్పంచులు రాజు,ఆదినారాయణ రెడ్డి, ఓబులేష్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో "స్వచ్ఛ భారత్ మిషన్ - 2.0" శిక్షణ కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు, గురువారం మున్సిపల్ కార్యాలయంలో "స్వచ్ఛ భారత్ మిషన్ - 2.0" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్ మాట్లాడుతూ....స్వచ్ఛ భారత దేశాన్ని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు కృషి చేద్దాం అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాధ్యత గా పని చేయాలన్నారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూటమి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత దేశాన్ని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఉన్నాయని కమిషనర్ తెలిపారు.



స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో 18 విభాగాల భాగస్వామ్యులకు నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో 'సాహస్' 'వాష్' అనే రెండు సంస్థలను ఎంపిక చేసి, మొదటి విడతలో శానిటేషన్ వర్కర్లకు మరియు మెప్మా ఆర్.పి లకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నిపుణులైన శిక్షకుల ద్వారా అందిస్తున్న ఈ శిక్షణలను మున్సిపల్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీ శాఖపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళపై విచక్షణారహితంగా దాడి

### గార్లదిన్నెలో జయ భారతి అనే మహిళపై కొందరు దాడి



అనంతపురం, మేజర్ న్యూస్ : లక్ష్మీకాంతమ్మ అనే మహిళకు ముగ్గురు కుమార్తెలలో తాను సొంతంగా నిర్మించుకున్న ఇంటిని కొందరు కబ్జా చేసి గత కొన్ని సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనిపై మాట్లాడేందుకు గురువారం గార్లదిన్నెకు వెళ్లగా లక్ష్మీకాంతమ్మ కుమార్తె అయిన జయ భారతి పై సోమశేఖర్ పవన్ పకీరప్పలు వారితోపాటు మహిళలు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటన చోటుచేస్తుంది. దీంతో ఆమె గురువారం సాయంత్రం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద తనపై జరిగిన దాడి అంశానికి సంబంధించి వివరాలను వెల్లడించారు. మహిళలకు రక్షణ కరువైందని ఇందిరమ్మ ఇల్లేనే కబ్జా చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## నిరక్షరాస్యతపై పోస్టర్లు విడుదల



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : సచివాలయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి అక్షర-ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే చదువు రాని నిరక్షరాస్యులకు ఏదైనా కొద్దిగా అయిన వాళ్ళకి అవగాహన వచ్చే విధంగా దగ్గర్లో చదువుకున్న వాళ్లకు వాలంటీర్ అనే గుర్తింపుతో వాళ్లకు బోధన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీవో, మండలం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్, వెల్ఫేర్ వెంకటేష్, అక్షరా-ఆంధ్రా వాలంటీర్స్ వై సంతోష్, రాజప్ప, మోకా రాకేష్, వన్నూరప్ప, గ్రామ ఎఫ్ ఏ నాగరాజు పాల్గొన్నారు.

# హంద్రీనీవా-పీఏబిఆర్ కాలువల్ని అనుసంధానం చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి

జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి రాప్తాడు నియోజక వర్గంలో సాగునీటి సమస్యలపై తన వాణి వినిపిం చారు. జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ.. పిఏబిఆర్ కుడి కాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవ ర్గాల్లోని చెరువులకు ప్రతి ఏటా నీరు విడుదల చేస్తున్నా.. ఎప్పుడూ కనీసం 30శాతం కూడా ఇవ్వలేదన్నారు. దీని వలన రైతులకు నిరాశ మిగులు తోందని పంటలు నష్టపోతున్నారన్నారు. అందుకే ఆత్మకూరు మండలంలోని హంద్రీ-నీవా ప్రధాన కాలువ నుంచి అదే మండలంలోని పీఏబీఆర్ కుడి కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు చేస్తే రాప్తాడు, ధర్మవరం నియోజకవ ర్గాలలోని సుమారు 50చెరువుల కు సాగు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నా రు. అలాగే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఆత్మకూరు మండలం వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు నీరందిస్తే.. 5వందల ఎకరాల్లోని వంద బోరుబావులకు ఉపయోగం చేకూరుతుందన్నారు. బండమీదపల్లి చెరువుకు వస్తున్న పిల్ల కాలువ నుంచి 2కిలోమీటర్లు కొత్తగా కాలువ ఏర్పాటు చేస్తే.. పాలబావి, చెర్లోపల్లి, చాపట్ల, మరూరు, ముక్తాపురం చెరువులకు నీరు అందించవచ్చున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పిల్ల కాలువ ద్వారా కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం చెరువుకు నీరు ఇస్తే వెంకటంపల్లి, ఓబులంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలయిపల్లి, పెద్ద మొగలయిపల్లి, మేడా పురం, కనుముక్కల, వెల్దుర్తి గ్రామాల రైతులకు ఉపయోగం చేకూరనుంద న్నారు. ఈ కాలువ నిర్మాణానికి 6కోట్ల 30లక్షలతో అంచనాలు కూడా తయారు చేశారని.. వీటికి నిధులు అందించాలని కోరారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు పనులు పునఃప్రారంభంతో పాటు రైతులకివ్వాల్సిన పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ప్రాజెక్టు 2018లో ప్రారంభించగా.. జగన్ రెడ్డి వచ్చాక అన్ని పనులు ఆగిపోయాయని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు.

## కుందుర్పమ్మ జాతర ఏర్పాట్లపై సమావేశం!



కుందుర్పి (మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కుందుర్పి గ్రామదేవత కుందుర్పమ్మ జాతర ఏర్పాట్లు చేర్చేందుకు ఈరోజు(శుక్రవారం)10 గంటలకు గ్రామప్రజలు,పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి,ఆలయధర్మకర్త సత్యనారాయణశాస్త్రి లు పేర్కొన్నారు.స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసే ఈసమావేశానికి గ్రామప్రజలందరూ హాజరుకావాలని వారు తెలియజేశారు.

# ఎవరు ఆ బాస్..?

▸▸ మొదటి పేజీ తరువాయి

తమ స్వలాభం కోసం నా ఆధార్.. నా ఇష్టం అన్న రీతిలో చెలరేగిపోతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలు గుంజుతున్నారు.

**డీఈవో.. ఎంఈఓ.. హెచ్ఎంల అనుమతి లేకుండా ఎలా నమోదు చేస్తారు..? :**

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఆయా పాఠశాలల్లోనే డీఈవో, ఎంఈఓ, స్థానిక పాఠశాల హెచ్ఎం అనుమతులతో పాఠశాల ఆవరణంలోనే ఆధార్ సెంటర్ వారు ప్రత్యేకంగా కిట్లు తీసుకువెళ్లి, ఆపార్ కార్డు కోసం ఆధార్ లో ఉన్న తప్పిదాలను సరి చేయాల్సి ఉంటుంది. అయితే.. సదరు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి, స్థానిక హెచ్ఎం అనుమతులు లేకుండానే అనంతపురం నగరంలో (ఒకే ఐ డి తో రెండు కేంద్రాలను నడుపుతున్న) ఓ ప్రైవేట్ షాపులో విచ్చలవిడిగా ఆపార్ కోసం నమోదు ప్రక్రియ అధిక రుసుముకు చేస్తున్నారు.

## తప్పిపోయిన పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థి ఆచూకీ లభ్యం..

### ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి..!! విద్యార్థుల తల్లిదండ్రులు



రామగిరి మేజర్ న్యూస్: నిన్నటి రోజున రామగిరి మండలం లోని పేరూరు గురుకుల పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న భరత్ అనే విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు భరత్ తల్లిదండ్రులు రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు మరియు పాఠశాల సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా, గురువారం అదృశ్యమైన విద్యార్థి అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ లో క్షేమంగా దొరకాడు. , విద్యార్థి సురక్షితంగా దొరికినట్లు సమాచారం అందింది. విద్యార్థిని ఇప్పటికే తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. విద్యార్థి క్షేమంగానే ఉన్నాడు.?సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో విద్యార్థులు ఇంటిపై బెంగతోనో లేదా చిన్నపాటి భయాందోళనల వల్ల పాఠశాల నుండి వెళ్ళిపోతుంటారు. పేరూరు పాఠశాల విద్యార్థి విషయంలో కూడా అదే జరిగింది.బీసీ గురుకుల పాఠశాలలో చదువుకోవడం తనకు ఇష్టం లేదని అందుకే ఇంటికి వెళ్లిపోవడం జరిగిందని విద్యార్థి తెలియజేశాడు. ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థి ఆచూకీ కోసం గాలించి పోలీసులు, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థి భరత్ ను తల్లిదండ్రులు చెంతకే పంపించడం జరిగింది అని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అంతేనా కాకుండా చూసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను తల్లిదండ్రులు కోరారు.

## నారాయణపురం గ్రామానికి రోడ్డు కల్వర్టు కోసం రూ.50 లక్షలు మంజూరు చేయండి..

### ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు



కూడేరు మేజర్ న్యూస్ :- ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామం యందు గ్రామంబయట నుండి గ్రామం లేకి వెళ్లే రహదారి వంకలో నుండి గ్రామంలోకి వెళ్లాలంటే ప్రయాణికులు వాహనాలు ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మంత్రికి వివరించారు. ఈ విషయంపై అమరావతి లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవును కలిసి ఆయనదృష్టికి, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు తీసుకు వెళ్లడం జరిగిందని. వెంటనే నారాయణపురం గ్రామ ప్రజలకు వంతెనను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరామని. ఆయన సానుకూలంగా స్పందించారని రోలర్ నాగరాజు విలేకరులకు తెలియజేశారు

## పానుగంచి చైతన్య అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన విద్యార్థి భాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కాపు నాయకుడు అంబటి రాంబాబు గారిని ఇంటికి పరామర్శించేందుకు వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్లిన కారణంగా పానుగంటి చైతన్య అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపాలన్న కుట్రలో భాగంగానే ఈరోజు పనుగంటి చైతన్య ని అరెస్ట్ చేసి జైలు పంపడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని మీరు ఎంత అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపుగా పార్టీ బలోపే దానికి కృషి చేస్తారని హెచ్చరించారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు మెప్పుకోసం అత్యుత్సాహంతో అక్రమ అరెస్టులు చేసే రాబోయే కాలంలో చట్టం ముందుకు దోషులుగా నిలబడడానికి వస్తుందని మర్చిపోకూడదని హెచ్చరించారు.

## జూదరులు అరెస్టు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని యాదలవాండ్లపల్లి గ్రామ సమీపంలోని కంపచెట్లలో పేకాట జూదం ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 6,050 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. జూదరుల పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టును జిల్లా పరిషత్ నుంచి తొలగించండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

పల్లె సింధూర అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. అమరావతిలో జరుగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూ ర మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో నీటి దాహార్తిని తీర్చడానికి శ్రీ సత్యసాయి ట్రస్ట్ 1997లో శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ ను తీసుకువచ్చిం దని, ఈ ప్రాజెక్టు కింద 1341 గ్రామాలలోని 16.41 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. కొంతకాలం క్రితం ఈ శ్రీసత్యసాయి ప్రాజెక్టు ను జిల్లా పరిషత్తు బోర్డు కు అప్పగించడం జరిగిందని, దీనివల్ల ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా జరిగే అవకాశం తక్కువగా ఉన్నట్టు ప్రజలలో ఆందోళన కలుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ద్వారా ఈ ప్రాజెక్టు నిర్వహణ చేపట్టడం ఎంతో కష్టమని, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్ట్ ను జిల్లా పరిషత్ నుంచి తొలగించి తిరిగి శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకంగా కొనసాగించాలని, అందులో పనిచేస్తున్న 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

## చెత్త నిర్వహణ పనులు వేగవంతం చేయాలి

### నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలి

### డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జస్వంత రావు



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురము నగరపాలక సంస్థకు చెందిన గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్‌ను కమీషనర్ జస్వంత రావు సందర్శించారు. గురువారం డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ వర్గీకరణ సెగ్రిగేషన్ ప్రక్రియలను కమీషనర్ పరిశీలించారు. వ్యర్థాలను వేరు చేసే విధానాన్ని, ప్లాస్టిక్ ఇతర రీసైకిల్ పదార్థాల వర్గీకరణను సమీక్షించారు. డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్తను మార్చి 21, 2026 లోపల పూర్తి చేయాలని డి.ఈ, పబ్లిక్ హెల్త్ జిగ్మా కంపెనీ కి తెలియచేసారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డి.ఈ. నర సింహులు, పబ్లిక్‌హెల్త్ డి.ఈ. జ్యోతి, ఏ.ఈహరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహా రథానికి గజమాలలు సమర్పణ




ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో ప్రసిద్ధ సేవ క్షేత్రం శ్రీ గవి మఠ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మహారథానికి ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారీ గజమాలలు సమర్పించారు. గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పాలకవర్గం గౌరవ సభ్యులు, సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి గురువారం భారీ ఊరేగింపుతో గవి మఠం సంస్థానానికి వెళ్లారు. రహదారి పొడవునా బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో గవి గజలక్ష్మి (ఏనుగు) వెంట రాగ ప్రదర్శనలో సందడి నెలకొంది. గవి మఠానికి చేరిన పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ రఫీ పాలకవర్గంతో కలిసి పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములను పూలమాలతో సత్కరించి, ఆయన ఆశీర్వచనం తీసుకున్నారు. గ్రామపంచాయతీ తరపున సమర్పించిన భారీ గజమాలను బ్రహ్మరథనికి నాలుగు వైపులా గవి మఠం సిబ్బంది అలంకరించారు. రథోత్సవం సందర్భంగా రథానికి ప్రతి ఏడాది గజ మాలలు సమర్పించుట ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మీనుగ రామాంజనేయులు, వేల్పుల వాసుదేవుడు, చేజాల ప్రభాకర్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్ హుస్సేన్, నరసింహులు, వన్నూరు సాబ్, మేస్త్రీలు లేపాక్షి, జైనుసాబ్, పెద్ద రామాంజనే, మహేష్, చిన్న రామాంజనేయులు, పంచాయతీ పారిశుధ్య కార్మికుల పాల్గొన్నారు.

## 25 రకాల విత్తనాలు బీజామృతంతో శుద్ధి



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గురువారం సి టి, డీపీ ఎం లక్ష్మనాయక్ ఆదేశాలు మేరకు గుమ్మగట్ట మండలం 75 వీరాపురం యూనిట్.75 వీరపురశీ గ్రామం రైతు నారాయణ నాయక్ పొలం లో 25 రకాలు విత్తనాలు బీజా మృతమ్ తో విత్తన శుద్ధి చేసి ,ఘన జీవామృతమ్ తో పాటు విత్తనాలు వేయడం జరిగింది.దీనిని పీఎం డి ఎస్ అంటారు. ఈ కార్యక్రమం లో ఎం టి.బీమన్న మాట్లాడుతూ రైతులు తమ భూముల్లో ఒక ఎకరాకు 25 రకాలు విత్తనాలు విత్తుకొవడం వలన మొక్కలు ఎదిగి భూమిలొ సుక్ష్మజివుల వ్యవస్థ పెరిగి మొక్కకు కావలసిన పొషకాలు సమృద్ధిగా అందుతాయి దిగిబడులు పెరుగుతాయి .అంతే కాకుండా నేల సామర్థ్యం పెరుగుతుంది. అని ఎంటి,భీమన్న వివరించునారు. ఎంటి.సత్యనారాయణ ,న్ఫ ఐ ప్రభుదేవ్ల్ 3 ఎస్. శంకర్ నాయక్, ఎల్ 3. ఎస్ నీలబయి, టి- ఐ సి అర్ పి అరుణ సోనీ రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీలక్ష్మి సహిత వెంకటేశ్వర స్వామి మూలమూర్తి



ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు



ఆలయములో కొలువైన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో (కనేకల్ క్రాస్) గురువారం ఉండ బండ స్వామి ఓ కె పద్మనాభం శాస్త్రి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు కరణం సాయి కృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సహిత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రతినిధులు గ్రామస్తులు, భక్తాదులు, దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ విగ్రహాన్ని ప్రతిష్టించారు. విశ్వా వసు నామ సంవత్సరం పాల్గుణ శుక్ల దశమి

### వేడుకగా స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం

గురువారం సూర్యోదయాత్పూర్వం బ్రహ్మ ముహూర్తం 3.45 ని.మి నుంచి 5.35 ని.మిల లోపు మకర లగ్నము నందు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తదుపరి బలిహరణ, పూర్ణాహుతి, మంత్రపుష్పం, మహా మంగళహారతి తదనంతరం మధ్యాహ్నం 12గంటలకు యావన్మంది భక్తజనానికి అన్నదాన వితరణ కావించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు పెద్ద ఎత్తున విరాళం అందించిన దాతలు, భక్తాదులకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సహిత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి వెంకటేశ్వరుని కృప అన్నివేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# నేటి అంకురార్పణతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



▸▸ మొదటి పేజీ తరువాయి

ఈనెల 27 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొలి రోజు అంకురార్పణ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఉత్సవాలలో భాగంగా అంకురార్పణ రోజు రావి చెట్టు కింద ఉండే పుట్ట మన్నను తీసుకొని నవధాన్యాలతో మంత్రోచ్ఛా రణలతో అష్టదిక్పాలకు ద్వారా దేవతలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. శ్రీవారి ఉత్సవాలకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లను భావించడం జరుగుతుంది.

**స్వామి వారి ఉత్సవాలు :** ఈనెల 27న స్వామివారి అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా.. 28న శ్రీవారి కల్యాణోత్సవం, మార్చి 1న హంసవాహనం, 2న సింహవాహనం, 3న హనుమంత వాహనం, 4న బ్రహ్మ గరుడసేవ, 5న శేష వాహనం, 6న సూర్య చంద్ర ప్రభ ఉత్సవాలు, 7న మోహిని ఉత్సవం, 8న ప్రజా గరుడ సేవ, 9న గజ వాహనం,10న బ్రహ్మ రథోత్సవం (తేరు), 11న అలుకోత్సవం, అశ్వ వాహనం, 12న తీర్థవాది, 13 న మహా సంప్రోక్షణ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహా చార్యులు తెలిపారు. స్వామివారికి ఉత్సవాల సందర్భంగా తనివితీరా చూసేందుకు రాష్ట్రం తో పాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని అర్చకులు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇప్పటికే గోడ పత్రికల ద్వారా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో పెద్ద ఎత్తున గోడలకు అందించి స్వామి వారి బ్రహ్మోత్సవాలు, వివరాలను తెలియజేసినట్లు ఆలయ ఈవో తెలిపారు.

## ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా భారీ ఎత్తున ఏర్పాట్లను చేపడుతు న్నారు. దేశ చరిత్రలో కదిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్స వాలు నిలవాలన్న ఆకాంక్షతో ఎమ్మెల్యే కందికుంట ఏర్పాట్లను చేపట్టడం జరుగుతోంది. స్వామివారి బ్రహ్మోత్సవాలకు కుటుంబం లోని సభ్యులందరూ తరలివచ్చి స్వామి ఉత్సవాలు తిలకించాలని ఇప్పటికే ఎమ్మెల్యే పిలుపునివ్వడం జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంకురార్పణ తో ప్రారంభమవు తుండగా శ్రీవారి కళ్యాణం మొదలుకొని.. బ్రహ్మరథోత్సవం.. స్వామివారు ఉత్సవాలు ముగి సే వరకు ఏర్పాట్లను పెద్ద ఎత్తున ఏర్పాట్లు గావిస్తున్నారు. కర్ణాటక తమిళ నాడు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా.. దేవదేవుని కనులారా వీక్షించి.. తరించాలని ఆ దిశగా ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుంది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇప్పటికే కటారుపల్లి లోని యోగివేమన జయంతి వేడుకలు, నంబులపూలకుంట మండలం లోని తిమ్మమాంబ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. లక్ష్మీనరసిం హ స్వామి బ్రహ్మోత్సవా లను మరింత ఉత్సాహం తో రెట్టింపు స్థాయిలో నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఆ దిశగా.. అధికారులకు సైతం సూచించారు. లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున టీటీడీ అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించే ఆచారం ను సైతం గతంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీసుకొచ్చారు. కదిరిని టూరిజం హబ్ గా ఏర్పాటు చేసి లక్ష్మీనరసింహస్వామి ప్రాశస్త్యంను దేశవ్యాప్తంగా విస్తరింపచేయాలన్న ఆకాంక్షతో ఎమ్మెల్యే కందికుంట బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

### బిందు సేద్యంలో 'ఆటోమేషన్'

# రైతులకు వరం

### - జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - బిందు సేద్యంలో "ఆటో మిషన్ "రైతులకు వరం లాంటిదని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఏపీఎంఐపి (**APMIP**) డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్ పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని 416 రైతు సేవా కేంద్రాలలో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని,చిన్న, సన్నకారు రైతులకు55% సబ్సిడీ, పెద్ద రైతులకు 45% సబ్సిడీ తో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా నీటి సరఫరాను నియంత్రించవచ్చు అని,దీనివల్ల నీరు- విద్యుత్ - ఎరువులు మరియు సమయం ఆదా అవుతాయన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 14,000 హెక్టార్ల డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ఇప్పటికే 11,952 హెక్టార్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో డ్రిప్ సౌకర్యం పొందిన రైతులు కూడా ఈ నూతన ఆటోమేషన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఖచ్చితమైన సమాచార సేకరణే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి.మేజర్ న్యూస్:- క్షేత్రస్థాయిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితమైన గణాంకాలు సేకరించడమే లక్ష్యంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని బీడుపల్లి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న 'జనగణన (జవఅంబం) -- 2027' రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ ముగింపుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జనగణనలో డేటా సేకరణ కోసం అత్యాధునిక సాంకేతికతను వినియోగించడంపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన పొందాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా, ఖచ్చితమైన గణాంకాలు సేకరించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి దేశ భవిష్యత్తు ప్రణాళికలకు కీలకమైన ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ నుండి వచ్చిన ఆరుగురు నిపుణులు శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల పాటు అధికారులకు తర్ఫీదునిచ్చిన జిల్లా నోడల్ అధికారి సూర్య వర్ధన్ రెడ్డి బృందంను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం..



లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల పరిధిలోగల మామిడి మాకులపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సత్యమ్మదేవి అమ్మవారికి ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు , అదే గ్రామానికి చెందిన ఈ లక్ష్మీదేవమ్మ, లక్ష్మీ నారాయణప్ప దంపతులు , కుటుంబ సభ్యులు నూతన దేవాలయాన్ని నిర్మించారు, గురువారం నాడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ బాలాజీ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు , ఈ కార్యక్రమంలో ఈడిగ చంద్రశేఖర్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసీ రహదారులకు భూమి పూజ



రాప్తాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్లలరేవు గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించే సిసి రహదారులకు మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అధికారులు గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని మౌలిక వసతుల రూపకల్పనకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామంలో సిసి రహదారులు నిర్మిస్తున్నామని గ్రామాల్లోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే కాలంలో గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తామని వారు అన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గంలోని ప్రతి చెరుకు నీరు అందించేందుకు కృషి చేస్తోందన్నారు . ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , మాజీ ఎంపీటీసీ సాయినాథ్, డిప్యూటీ ఎంపీడీవోలు అచ్యుతానంద ,అశోక్ బాబు, ఇంజనీర్ కిషోర్, ఏపీవో సావిత్రి , చెన్నారెడ్డి , రమేష్ , మనుపోలు నాయుడు , అక్కులప్ప, గోపాల్ , కాకర్ల గురు , ఫీల్డ్ అసిస్టెంట్ శివ, విజయ్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్

# ఏర్పాటు వేగవంతం

- స్థలం కేటాయింపుపై తక్షణ చర్యలు కోరిన హ్యాండ్లూమ్స్ శాఖ
- వేలాది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు
- మంత్రి సత్యకుమార్ పై ప్రశంసల జల్లులు



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేస్తోంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ మరియు హ్యాండ్లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోందని మంత్రి కార్యాలయం పేర్కొంది. హ్యాండ్లూమ్స్ పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం పట్టణంలో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్ ఠ టెక్స్టైల్స్ శాఖకు అప్పగించాలని సంబంధిత అధికారులను హ్యాండ్లూమ్స్ ఠ టెక్స్టైల్స్ శాఖ కమిషనర్ జీ. రేఖా రాణి ఉన్నతాధికారులకు అధికారిక లేఖ రాసి, ప్రాజెక్ట్ అమలులో ఆలస్యం జరగకుండా భూమి హ్యాండోవర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టును శ్రీ సత్య సాయి జిల్లా, పరిధిలోని ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సుమారు 9.84 ఎకరాల భూమిపై ఏర్పాటు చేయనుండగా, ఇప్పటికే 25 సంవత్సరాల లీజ్ పద్ధతిలో భూమి కేటాయింపుకు అనుమతి లభించినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. జాతీయ హ్యాండ్లూమ్ అభివృద్ధి కార్యక్రమం కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మద్దతుతో అమలు అవుతున్న ఈ ప్రాజెక్టుకు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ద్వారా నిధులు మంజూరై, తొలి విడతగా రూ.298.03 లక్షలు విడుదలైనట్లు మంత్రి కార్యాలయం వెల్లడించారు. డిజైన్ స్టూడియో ఏర్పాటు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ అభివృద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తి యూనిట్లు, ప్రాజెక్ట్ అమలు సహాయక వ్యవస్థలు, హ్యాండ్లూమ్ కార్మికులకు ఆధునిక సదుపాయాల కల్పన వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా ధర్మవరం హ్యాండ్లూమ్ రంగాన్ని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని వివరించారు. ఇప్పటికే నిధులు విడుదలైన నేపథ్యంలో ప్రాజెక్ట్ అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్ శాఖకు అప్పగించాలని అధికారులను కోరిన చర్యలు అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో హ్యాండ్లూమ్ కార్మికుల జీవనోపాధి బలోపేతం, స్థానిక ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి లక్ష్యాలతో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ముందుకు తీసుకెళ్తున్నట్లు హరీష్ బాబు పేర్కొన్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF HANDLOOMS & TEXTILES

From: Smt. G.Rekha Rani, I.A.S., Commissioner Handlooms and Textiles, A.P., Mangalagiri.

To: The Special Chief Secretary to Government, Handlooms & Textiles, Industries & Commerce Department, A.P., Secretariat, Velagapudi.

Rc.No.454/2026-D2, Dt:25-02-2026.

Sir,

Sub: Handlooms and Textiles Department – National Handloom Development Programme – Establishment of Mega Handloom Cluster at Dharmavaram in Sri Sathya Sai district – Lease of land in Market Yard premises – Request to issue the instructions to the concerned for handing over the land to Handlooms & Textiles Department – Regarding.

Ref: 1.G.O.Ms.No.58, dated 13-11-2025 issued by the Agriculture & Cooperation (Mktg-I) Department, Government of Andhra Pradesh.

2.(2) Sanction Order No.14/1/ 2025-DCH /NHDP /Mega Cluster / Dharmavaram, dt:17.02.2026 of the Development Commissioner for Handlooms, Ministry of Textiles, New Delhi for release of 1st instalment.

&&&&&

I invite kind attention to the captioned subject and references cited.

It is to submit that vide in the reference 1st cited, the Agriculture & Cooperation (Mktg-I) Department has accorded permission for leasing out land to an extent of Ac.9.84 cents in Sy.No.65 of Dharmavaram Village, located on the north-west side of the Market Yard (within the premises), Dharmavaram, on rental basis to the Handlooms Department for establishment of Mega Handloom Cluster, with a rent of Rs.10,000/- per month for a lease period of 25 years, without transferring ownership rights.

Further, it is submitted that the Development Commissioner for Handlooms, Government of India, has sanctioned and released part payment of the 1st instalment amounting to Rs.298.03 lakhs (out of the total approved GoI share of Rs.1419.95 lakhs proposed in 1st instalment) during the year 2025-26 for implementation of the Dharmavaram Mega Handloom Cluster under National Handloom Development Programme. The sanctioned funds are intended for implementation of various cluster components such as baseline survey, design studio, market development and branding activities, value addition units and project implementation support.

In view of the above, I request that necessary instructions may kindly be issued to the concerned for handing over the leased land to the

## బిందెలతో కిలోమీటర్లు నడుస్తున్న

# మహిళలు, వృద్ధులు..

## ఎక్కడ అధికారులు?





నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నడిమి దొడ్డి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ (ఎస్సీ)కాలనీవాసులకు పంచాయితీ నీరు అందటం లేదు. తాగునీరు అందకపోవడంతో కాలనీ ప్రజలు చుట్టుపక్కల ఉన్న తోటల దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకొని దాహం తీర్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని మహిళలు, వృద్ధులు ,పిల్లలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరుతో పాటు వాడుకోనుటకు నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని అంబేద్కర్ కాలనీవాసులు వాపోయారు. ఈసమస్యపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకొనే నాథుడే లేదని, తిరిగి తిరిగి చెప్పులు అరగడం తప్ప సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. మా ఎస్సీ కాలనీ వాసుల సమస్యలు అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు కనిపిండం లేదని ప్రశ్నించారు. మా కాలనీలో నీటి సమస్య ఉన్నా సంబంధిత అధికారి కార్యాలయం నుంచి బయటకు రాకపోవడం దారుణ మనీ కాలనీ వాసులు తెలిపారు. నెలకు ఒక్కసారి ఎన్టీఆర్ భరోసా( పింఛన్ ) పంచడానికి తప్ప ఒక్కసారి కూడా మా వైపు చూడలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ కాలనీ వాసులు త్రాగునీరు సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు తెలిపారు. లేనిచో కాలనీ వాసులం అంత తాగునీటీ కోసం ఆందోళన చేపడతామని తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ ఫోను ద్వారా గ్రామంలోని అంబేద్కర్ కాలనీ నీటి సమస్య గురించి అడగగా అక్కడ బోరు లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి పంపు మోటర్ ఉన్నాయి అయితే కేవలం కరెంటు సమస్య వల్ల ఆ విధంగా ఉన్నది తెలిపారు.

## ముత్యాల పల్లకిలో ఊరేగిన మద్దానేశ్వరుడు



రాయదుర్గం, మేజర్ న్యూస్: అలంకార శోభితుడై ముత్యాల పల్లకిలో ఊరేగారు మహిమాన్వితుడు శ్రీ మద్దానేశ్వరస్వామి. మండలంలోని 74 ఉడేగోళం గ్రామ సమీపంలో వెలసిన మద్దానేశ్వర స్వామి రథోత్సవం మరియు పశు వుల జాతరను పురస్కరించుకొని జాతరకు ఆఖరి గట్టమైన ముత్యాలపల్లకోత్సవం, లంకాదహన కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటల నుండి ఆకుపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం నిర్వహించి 9 రకాల పళ్లతో స్వామి వారిని అలంకరించి, మహామంగళ హారతి తదితర పూజలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కుమార్ స్వామి తెలిపారు. యధావిధిగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వెండి రథాన్ని రంగు రంగుల జెండాలు, పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో శోభాయమానం సంతరించుకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు ముత్యాల పల్లకిలో కొలువుదీర్చిన స్వామి వారి మూలవిరాట్ కు పూజలు నిర్వహించి, ముత్యాలపల్లకోత్సవాన్ని ప్రారంభించారు. తప్పట్లు, డప్పులు, తాళా మధ్య ఆలయం నుండి బసవన్న కట్ట వరకు కొనసాగిన ముత్యాలరథోత్సవం ముందు జనం నందికోళ్లతో నృత్యాలు చేశారు. వందలాదిగా తరలివచ్చిన భక్తులు ముత్యాలపల్లకోత్సవాన్ని దర్శించుకున్నారు. పల్లకోత్సవం అనంతరం లంకాదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంతో స్వామివారి ఉత్సవాలు నేటితో ముగిశాయని ఆలయ కమిటి అధ్యక్షులు తెలిపారు. ఈ పల్లకోత్సవంలో గ్రామ సర్పంచ్ దురుగమ్మ, అన్నదాన కమిటీ అధ్యక్షులు జయన్న, మహానందీశ్వర, మంజునాథ, ధరణేష్, అప్పాజీ, పృధ్వీ, మల్లికార్జున, కిష్టప్ప, కుమార్, గోవిందప్ప, ఉలుగప్ప తో పాటు భక్తులు , గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా

# కో ఆప్షన్ మెంబర్ ఎన్నిక..

లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కో ఆప్షన్ మెంబర్ బషీర్ ఐటీవల మృతి చెందిన విషయం విధేయతమే ఈ విషయమై ఆ కోఆప్షన్ మెంబర్స్ స్థానానికి లేపాక్షి మండలం తరపున లేపాక్షి గ్రామానికి చెందిన ఇర్ఫాన్ నామినేషన్ దాఖలు చేశారు, మండల వ్యాప్తంగా ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఉపసంహరణ అనంతరం ఒక్కరే ఉన్నందున ఆ స్థానానికి ఇర్ఫాన్ ఏకగ్రీవంగా నామినేషన్ అధికారులు ఆమోదించారు, ఈ కార్యక్రమం డిడిఓ, ప్రొసిడింగ్ అధికారి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు, చివరగా ఇర్ఫాన్ ను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రైతులకు పథకాలను చేరువ చేయాలి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయిలో రైతులకు పథకాలను మరింత చేరువ చేయాలని ప్రధాని ఘన ధాన్య కృషి యోజన కేంద్ర అధికారి సిద్ధార్థ జైన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకంపై కేంద్ర పర్యవేక్షణ అధికారి సిద్ధార్థ జైన్ గురువారం శ్రీ సత్యసాయి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆధునిక సాగు పద్ధతులపై దృష్టి సారించాలని,చియా పంటను జిల్లా అంతటా విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలని సిద్ధార్థ జైన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. **వేరుశనగ:** TCGS-1694 వంటి కొత్త రకాల విత్తనాలు, జిప్సం వాడకం ద్వారా దిగుబడి పెరుగుతోందన్నారు. **మొక్కజొన్న:** డ్రిప్ సాగు పద్ధతులను ప్రోత్సహించడం వల్ల రైతులు అధిక లాభాలు గడిస్తున్నారని, **ఉద్యానవన శాఖ:** మామిడి కాయలకు కవర్లు తొడగడం వల్ల నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధర లభిస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖ:- పాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,జిల్లాలో సాగవుతున్న చియా పంటను అన్ని మండలాలకు విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర అధికారి సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులు అవలంబిస్తున్న ఉత్తమ సాగు పద్ధతులను సేకరించి, వాటిని ఇతర రైతులకు కూడా తెలియజేయాలని ఆదేశించారు. విత్తనాలు, ఎరువులను సొసైటీల ద్వారా సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యాన అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక అధికారి సుభాదాసు, కోఆపరేటివ్ అధికారి కృష్ణా నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, పట్టు పరిశ్రమ అధికారిణి శోభారాణి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెరుకు రసం బండిని ఢీకొన్న కారు..

## ప్రమాదంలో గాయపడ్డ చెరుకు రసం బండి యజమాని రామక్క

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల బుల్ల సముద్రం గ్రామ సమీపాన గల ఆంజనేయస్వామి ఆలయ సమీపాన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడి స్థానికుల వివరాల మేరకు హిందూపురం వైపు నుండి కర్ణాటక రాష్ట్రమైన పావగడ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెరుకు రసం బండిని అక్కడే నిలిపి ఉన్న స్కూటీని ఢీకొంది. ఈ ప్రమాదంలో చెరుకు రసం బండి యజమాని బుల్ల సముద్రం గ్రామానికి చెందిన రామక్క,గాయపడింది. ఆమెను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.



# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జిగా కాపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజకీయాల్లో ఓబీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించే దిశగా, భాజపా తీసుకున్న కీలక నిర్ణయంలో భాగంగా తనకు భాజపా" ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంచార్జి"గా గురువారం అదనపు బాధ్యతలు అప్పగించినట్లు మాజీ ఎమ్మెల్యే భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ తన పై విశ్వాసం ఉంచి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మరియు రాష్ట్ర పదాధికారులకు కతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని , ఓబీసీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా పోరాడడం తన లక్ష్యమని తెలిపారు.

# ఇళ్ల మధ్య పారుతున్న మురుగు

పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఎక్కడకక్కడే వ్యర్థ పదార్థాలు ఇళ్ల ముందు అధికారులకు కనపడలేదా?

రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడమే ఇందుకు కారణమా?





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా కార్యాలయాలు, ముందు శనివారాలు పూట స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 2047..విజన్ లో భాగంగా . గ్రామాలు, పాఠశాలలో ప్రధాన కార్యాలయాలు స్వచ్ఛత పిలుపులో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహిస్తుంటే ఇక్కడ మాత్రం ఆ వ్యక్తపదార్థలో ఇల్లులు మధ్య ఉండడం దుమారం లేపుతుంది... పూర్తి వివరాలకు వెళితే హీరేహాళ్ మండల కేంద్రంలోని కురవ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని ఇళ్ల మధ్య మురుగు పేరుకుపోవడంతో అస్తవ్యస్తంగా తయారైందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. అంతేకాకుండా మురుగుపై కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదని దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు... పలుమార్లు పంచాయత్ అధికారులకు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మురుగును కనీసం రోజుకు ఒక్కసారైనా క్లీన్ చేయకపోవడంతో ఎక్కడి గుంగళి అక్కడే అన్నట్టుగా చందంగా వ్యవహారం అవుతుంది.. హీరేహాళ్ మండల కేంద్రానికి పంచాయతీ కార్యదర్శి రెగ్యులర్ లేకపోవడంతో ఇంచార్జ్ పంచాయతీ పాలన కొనసాగుతోంది... మేజర్ పంచాయతీ కావడంతో ఇంచార్జ్ పాలనకే పట్టం కడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు ఏమి జరగడం లేదు... ఈ నేపథ్యంలో కురువ కాలనీలోనే కన్నడ పాఠశాలకు వెళ్లే రహదారిలో వ్యర్థ పదార్థాలు ఇళ్ల మధ్య ఉండడంతో దోమల బెడతతో విష జ్వరాలతో కాలని వాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆరోపిస్తున్నారు... ఈ విషయమై ఎంపీడీవో దాసానాయక్ ను వివరణ కోరగా సమస్యను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు...

# ఆగిపోయిన స్వర్ణ గ్రామ సచివాలయం పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్



**నల్లమాడ,మేజర్ న్యూస్ :** ప్రజలకు సౌలభ్యంగా సేవలందించడానికి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ నిర్మాణ పనులను అర్ధాంతరంగా ఆగిపోవడం చేత ఇటు అధికారులకు అటు ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గురువారం నేటి దినపత్రిక సూర్య వార్త కథనం ప్రచురించడం జరిగింది. అందుకు స్పందించిన అధికారులు నల్లమాడ-2 సచివాలయ ఆగిపోయిన పనులు గురువారం ప్రారంభించారు. దీంతో ఈ సచివాలయ నిర్మాణ పనులు పూర్తయితే ప్రజలకు, అధికారులకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నేటి దినపత్రిక సూర్య వార్త కథనం ప్రచురించడంతోనే పనులు ప్రారంభించడం జరిగిందని మండల అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పివిఎస్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం స్థానిక పీవీఎస్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సంవత్సరం పాటు ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకున్న పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని, ఏదైనా అనుమానాలున్నా సంబంధిత ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని, పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఎటువంటి మానసిక ఆందోళనలకు, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత చిత్తంతో ఉండాలి, పరీక్షలకు హాజరయ్యే సమయంలో సమయ పాలన పాటించాలని, పరీక్షలకు సంబంధిం చిన హాల్ టికెట్లు, పెన్నులు, వంటి విద్యా పరికరాలు ముందస్తుగా పరిశీలించుకోవాలని, వాటికోసం అనవసరపు ఆందోళనలకు గురి కాకూడదని వివరించారు. ప్రశాంత చిత్తముతో పరీక్షలు రాసిన మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుం దని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్న తమ అదృష్టం నెరవేరేలా అనుగ్రహించాలంటూ సరస్వతి దేవికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర, మనీషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా సరస్వతి పూజ

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సరస్వతీ పూజను ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ -1 అరవింద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే పది పరీక్షలు బాగా రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కళ్యాణదుర్గం యువకుడికి ఏపీ ఆర్ సెట్ రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టుదల ఉంటే విజయం వరిస్తుందని పట్టణానికి చెందిన గొల్ల భాస్కర్ నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహించిన ఏపీ ఆర్ సెట్ 2024-25 ఫలితాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో భాస్కర్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. బగొల్ల భాస్కర్, తండ్రి జి. చెన్నయ్య బ2 వ ర్యాంక్ సాధించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ బపొందిన మార్కులు 139 సాధించి, రాష్ట్ర స్థాయి లో 2ర్యాంక్ సాధించారు. బఈ అత్యుత్తమ ఫలితంతో పీహెచ్‌డీ అడ్మిషన్‌కు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు కళ్యాణదుర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బభాస్కర్ సాధించిన ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. ఉన్నత విద్యలో ఆయన మరిన్ని శిఖరాలు అధిరోహించాలని కోరుకుందాం.

## వైభవం..

# శ్రీ చంద్రమౌళీశ్వరుడి బ్రహ్మ రథోత్సవం



పోటెత్తిన భక్తజనం... విద్యుత్ దీపాలంకరణలో నూతన శోభను సంతరించుకున్న గవి మఠం ప్రాంగణం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక శైవ క్షేత్రం గవి మఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహా రథోత్సవం భక్తజన సందోహం నడుమ వైభవంగా, నేత్రానంద భరితంగా సాగింది. గురువారం దశమి ఆరవ రోజు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అర్చకులు విరూపాక్షయ్య ఉదయాన్నే గవి మఠంలో వెలసిన లింగ రూపంలో ఉన్న సిద్దేశ్వర స్వామివారికి విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి సాయంత్రం గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం సహాయ కమిషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథం వద్దకు చేర్చారు. తదనంతరం భూత శాంతి నిర్మూలనకు బలిహరణం పూజలు శాస్త్రోక్తంగా జరిపి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవమూర్తిని రథంపై కొలువు దీర్చారు. స్వామికి ప్రత్యేక పూజలు ఆచరించి, నిర్దేశిత సమయం సాయంత్రం 4.35 నిమిషములకు చంద్రమౌళీశ్వర, శంభో శంకర, హరోం హర అన్న వేలాదిమంది భక్తజన సందోహం నడుమ స్వామి వారి మహారథోత్సవం గవి మఠం పురవీధుల వెంబడి శోభాయ మానంగా సాగింది. బ్రహ్మ రథాన్ని భక్తులు ఎదురు బసవన్న గుడి వరకు లాగి తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. వేలాదిమంది భక్తులు మహారథం పైకి అరటి పండ్లు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. గవి మఠం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పాలకవర్గం సభ్యులు, పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, బాణసంచా పేల్చుతూ గవి మఠానికి చేరుకొని పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆశీర్వాదం తీసుకొని, ఆనవాయితీగా బ్రహ్మ రథానికి గజమాలలు సమర్పించారు. రథోత్సవంలో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకుంది. గవి మఠ ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలుగు లీనింది. రాత్రి భక్తి ప్రవచనములు, ధార్మిక ఆధ్యాత్మిక బోధన కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మ రథానికి నూతన వస్త్ర అలంకరణ దాతగా స్థానిక త్రివేణి ఫర్టిలైజర్ యజమాని రాయల్ భీమన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భోగన్న గౌడ్, వీఆర్వోలు పెన్నోబులెస్, షేక్షావలి, తుంకూర్ షణ్ముఖ స్వామి, అల్లూరు సిద్ధ గంగ మఠం చెన్న బసవ స్వామి, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, దేవదాయ శాఖ పర్యవేక్షకులు అంగదాల కృష్ణయ్య, సాకే రమేష్ బాబు, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, రామ తులసి, తెదేపా నాయకులు విజయ భాస్కర్, రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, ఎన్. నరేష్, ఎర్రగుంట్ల వెంకటేశులు, మోపిడి కేశన్న, రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, కె.జె కుల్లాయప్ప, మనీ చౌదరి, అనిల్, వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షుడు నాగన్న గౌడ్, ప్రతినిధులు నిరంజన్ గౌడ్, ఆమిద్యాల యోగేష్ గౌడ్, మోపిడి చంద్రశేఖర్, పాల్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఆలయాల్లో విగ్రహప్రతిష్ట మహోత్సవాలు

- శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహా పున:ప్రతిష్ఠ
- వైఎస్ఆర్ కాలనీలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట
- పాల్గొన్న పరిటాల శ్రీరామ్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని పలు కాలనీల్లో జరిగిన దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. పట్టణంలోని శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. గోపుర కలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను భక్తి శ్రద్ధలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానికులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరామ్ ప్రారంభించారు. వైఎస్ఆర్ కాలనీలో జరిగిన శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి కూడా హాజరయ్యారు. అక్కడ కాలనీ వాసులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ శ్రీరామ్ ముందుకెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని.. వారంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ఆధ్యాత్మికత ఎక్కువ అని.. ఇటీవల కాలంలో అన్ని కాలనీల్లో ఆలయాలు నిర్మాణాలు జరగడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సందా రాఘవ, రాళ్లపల్లి షరీఫ్, మహేష్ చౌదరి, సుధాకర్, నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, కేశగాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ధర్మవరం ఎన్డీఏ కూటమి ప్రతినిధులు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి తరఫున ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవల మెరుగుదల, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి విషయాలపై తమ అభ్యర్థనలు వివరించారు. ఈ సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, మాజీ కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, వసంతపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు. వారు తమ తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు మరియు ప్రజల ఆశలు--ఆకాంక్షలను వివరంగా మంత్రి కి వివరించారు. మంత్రివర్యులు నాయకులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, ప్రజలకు మేలు చేకూరే విధంగా సాధ్యమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.

# పి ఆర్ సి కమిషన్‌ను వెంటనే ప్రకటించాలి

## ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి. కే. ముత్యాలప్ప డిమాండ్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు న్యాయమైన పిఆర్సి కమిషన్ ను వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ర్ బీకే ముత్యాలప్ప డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం తాలూకా కేంద్రం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆడిట్ కన్వనర్ బి. కే. ముత్యాలప్ప ప్రసంగిస్తూ గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సి తో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను వంచన చేస్తుందన్నారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం విచారకరమన్నారు. సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందన్నారు. జులై 2023 నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్ను కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బలరాముడు, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని, నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలని,ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వెంటనే చెల్లించాలని, పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో




జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్ రవికుమార్, సంగీత,క్రిష్ణవేణి, ప్ర త్యేక ఆహ్వానితులు శంకరనారాయణ, హేమంత్ కుమార్ సీనియర్ నాయకులు బయన్న, నాగప్ప, శ్రీనివాసులు ఏపీ ఎన్జీవో అధ్యక్షులు శంకరనారాయణ, ధర్మవరం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపి, అంజినాయక్, రామగిరి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, హరి, సి. కే. పల్లి మండల శాఖ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, బత్తలపల్లి మండల శాఖ అధ్యక్షులు గోపాల్, కనగానపల్లి అధ్యక్షులు చంద్రశేఖర్, జగదీష్, తిప్పన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన దాదిరెడ్డి గంగిరెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని నల్లమాడ మండలంలోని గోపే పల్లి గ్రామానికి చెందిన దాదిరెడ్డి గంగిరెడ్డి బెంగళూరు లో జగన్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు.పుట్టపర్తి నియోజకవర్గ పార్టీ పరిస్థితులను మాజీ ముఖ్యమంత్రి కి వివరించినట్లు ఆయన మేజర్ న్యూస్ కు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయడానికి వైఎస్ఆర్సిపి ఐటీవింగ్ జిల్లా ప్రెసి డెంట్ గా తన బాధ్యతలను విస్తృతపరచి పనిచేయడానికి నాయకులతో కలిసి గ్రామ గ్రామాన పర్యటించనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు పుట్టపర్తి నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లి పార్టీ బలోపేతం కోసం నిరంతరం పని చేయడానికి వారితో కలిసి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. రాబోయేది జగనన్నపరిపాలనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు చేస్తున్న అన్యాయాలపై ప్రజలకు వివరించి చైతన్యం చేయడానికి కృషి చేయనున్నట్లు వివరించారు. అంతే కాకుండా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి అందరి సహకారంతో సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పర్యటించి కృషి చేయనున్నట్లు తెలిపారు పుట్టపర్తి నియోజకవర్గం లో గతంలో వైఎస్ఆర్సిపి పాలన సమయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేవని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. దీంతో తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుందని రెండు సంవత్సరాల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు గుర్తిస్తున్నారని ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ గెలుపే ధ్యేయంగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరంతరం పోరాటం చేసి గెలవడానికి బాటలు వేస్తామని తెలిపారు. అంతే కాకుండా భారీ మెజార్టీతో గెలిపించడానికి సాయి శక్తుల కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్టీ అధినేతను బెంగళూరులో కలవడం ఎంత సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# వైసిపి నాయకుడికి పరామర్శ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యర్రగుంట పల్లికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తవళం నాగభూషణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కన్వీనర్ రవికుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కదిరి వైఎస్సార్సీపీ సమన్వయకర్త బియస్. మక్బూల్ యర్రగుంట పల్లికి వెళ్లి నాగ భూషణ ను పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, పాలపాటిదిన్ని ఆలయ మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠ రెడ్డి, బాలేపల్లి తండా సర్పంచ్ హైటెక్ రమణ, మైనార్టీ నాయకులు నజీర్, బాబా ఖాన్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, యూత్ కన్వీనర్ మన్సూర్, నాయకులు పొలం సూర్య శేఖర్ రెడ్డి, మనీ, ఆకుల శ్రీనివాసులు, చిన్నపల్లి హరి, పొలం సిద్ధారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వేమయ్య, చిన్న కృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సి కమిషన్ ప్రకటించాలి : ఏపీటీఎఫ్

**కదిరి, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ఏపీటీఎఫ్ సంఘం పిలుపుమేరకు ఈనెల 26 27వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నితాలూకా కేంద్రాల వద్ద ధర్నాలకు పిలుపునివ్వడం జరిగిందని, గురువారం కదిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన ఏపీటీఎఫ్ నాయ కులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కార్యదర్శిఆదిబయన్న మాట్లాడుతూ జూలై 2023 నుంచి 12వ పిఆర్సి అమలుకావాల్సి ఉండగా గడువు ముగిసి 30 నెలలు దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్లు కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర ప్రతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఆరునెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం విడుదల చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నారాయణ, జనార్ధన్, పి. నారాయణ, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్రి రామ్మోహన్, ఫక్రు సాహెబ్, శ్రీని వాసులు, రమణా రెడ్డి, మహబూబ్ బాషా, బాబావలి, ప్రకాష్, రమేష్, కామేశ్వరరెడ్డి, పివి రమణ, రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.




# ఐసీడీఎస్ అధికారుల బరితెగింపుపై బీఎస్పీ నిప్పులు

## పీడీ ప్రమీల అవినీతి అక్రమాలపై అలుపెరగని పోరాటం

## తప్పుడు పత్రాలతో ఫిర్యాదులను క్లోజ్ చేస్తారా?

## బీఎస్పీ నాయకుడు సాకే వినయ్

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో వేళ్లూనుకున్న భారీ అవినీతి అక్రమాలను బట్టబయలు చేసే వరకు విశ్రమించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు సాకే వినయ్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ధర్మవరం ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ఎస్సీ జన సంఘం రాష్ట్ర బాధ్యులు మాల్యావంతం రామ్ ప్రసాద్ పాల్గొని ప్రాజెక్టు డైరెక్టర్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత నెల రోజులుగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల అవినీతిపై మేము ఆధారాలతో సహా పోరాడుతుంటే ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లు కూడా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు పసిపిల్లలకు అందాల్సిన పోషకాహారంలో జరుగుతున్న అక్రమాలపై గుంటూరులోని డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గారికి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కి మరియు విజిలెన్స్ విభాగానికి అనేకమార్లు విన్నవించామన్నారు.ఫిబ్రవరి 13న ఆర్జెడి జిల్లాకు వచ్చి విచారణ జరిపినప్పటికీ, ఆ విచారణలో ఏమి జరిగిందో కనీస సమాచారం ఇవ్వలేదన్నారు. 1100 కాల్ ద్వారా సంప్రదించగా కనీసం నా ప్రమేయం లేకుండా, నేనే నా ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్లుగా తప్పుడు సమాచారాన్ని నమోదు చేసి, ఫిర్యాదును మూసివేయడం అత్యంత దుర్మార్గం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను మరియు పరిపాలనా యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టించడమే నన్నారు. ఇదే క్రమంలో మేము రీజినల్ జాయింట్ డైరెక్టర్ తో స్వయంగా మాట్లాడము కచ్చితంగా ఆదరణ సమర్పిస్తే మరొకసారి విచారణకు వస్తామని 13వ తారీకు జరిగిన విచారణ అవినీతిపైన కాదని కేవలం కదిరి ధర్మవరం సిడిపిఓ లా ఫిర్యాదు అంశం మాత్రమే చేశామన్నారు. అంటే ఈ అవినీతిపైన ఇంతవరకు ఎటువంటి విచారణ జరగలేదని స్వయంగా కర్నూలు ఆర్జెడి పేర్కొనడం పిడిని వెనకేసుకొని రావడమే అన్నారు పేర్కొన్నారు. ఎస్సీ జన సంఘం రాష్ట్ర బాధ్యులు మాల్యావంతం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ అధికారుల బరితెగింపుపై తీవ్రంగా స్పందించారు. “సాకే వినయ్ కుమార్ చేస్తున్న ఈ ధర్మ పోరాటాన్ని నీరుగార్చేందుకు జిల్లాలోని ఐసీడీఎస్ అధికారులు కుట్రలు పన్నుతున్నారన్నారు. పౌష్టికాహార పంపిణీలో మరియు బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న అవినీతిపై మా వద్ద పక్కా ఆధారాలు ఇచ్చినా విచారణ జరపకుండానే, తప్పుడు సంతకాలు మరియు ఫోటోలతో రికార్డులు సృష్టించి తమకు తామే క్లీన్ చిట్ ఇచ్చుకోవడం అధికారుల దుర్నీతికి నిదర్శనన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజల ఫిర్యాదుల వ్యవస్థను జిల్లా అధికారులు అపహాస్యం చేస్తున్నారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా దళిత, బహుజన సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మేము వెళ్లని కార్యాలయాలకు వెళ్లినట్లు నమోదు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదుదారుడి అనుమతి లేకుండా, సంతకాలు మరియు ఫోటోలు లేకుండా ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు నమోదు చేసిన వారిపై విచారణ జరపాలనీ వారు డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ శాఖకు సంబంధం లేని స్వతంత్ర జిల్లా స్థాయి మూడవ పక్షం (థర్డ్ పార్టీ) విచారణ జరిపించి నిజానిజాలు వెలుగులోకి తేవాలి ఒకవేళ సాకే వినయ్ కుమార్ ఈ ఐదుకారాలకు వెళ్ళుంటే ఆ ఫోటోలు ఏంటి రిజిస్టర్లు ఏమేం చూసాడో అక్కడ ఓచర్ల బిల్స్ అవన్నీ కూడా బయట పెట్టాలి అని ఫిర్యాదు డైరెక్ట్ లాగిన్ లో ఉంటే అది పీడీకి ఎలా పంపిస్తారని అవినీతి చేసిన అధికారితోనే విచారణ చేపిస్తారా అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, గణేష్, ఎస్సీ జన సంఘం నాయకులు శీను, గణేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# చెత్త సేకరణలో నిర్లక్ష్యం కనిపించకూడదు

### ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి
### ప్రజలు సైతం పారిశుద్ధ్య కార్మికుల కే చెత్తనందించాలి
### పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ జస్వంతరావు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం కార్పొరేషన్ రోజువారి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమీషనర్ జస్వంత రావు , ఈ రోజు సాయి నగర్ 3వ క్రాస్ దగ్గర కంపాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేస్తున్న పనులను పర్యవేక్షించారు. తదుపరి ప్రధాన రహదారులు సుభాష్ రోడ్, టవర్ క్లాక్ ఏరియా, రైల్వే స్టేషన్ రోడ్డు, యం. జీ కాలనీ, గుత్తి రోడ్, బస్టాండ్ రోడ్డు, సూర్య నగర్, గాంధీ బజార్,, మార్కెట్ ఏరియా, జె ఎన్ టి యు రోడ్డు, ఆర్ టి ఓ ఆఫీసు రోడ్డు, రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ ఏరియా హౌసింగ్ బోర్డ్, ఆదర్శనగర్ అరవిందనగర్ ,రాంనగర్ మరియు మారుతి నగర్ నందు పారిశుద్ధ్య పనులు పలు ప్రాంతాలను పరిశీలించారు. నగరంలోని వివిధ డివిజన్లో చేపడుతున్న చెత్త సేకరణ పనులు నిర్లక్ష్యం కనిపించకూడదని, ప్రతి సర్కిల్లో చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ప్రజారోగ్య అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు హెచ్చరించారు. గురువారం వివిధ డివిజన్లో కమిషనర్ చెత్త సేకరణ పనులను పరిశీలించారు. పలు సర్కిల్లో చెత్త సేకరణ జాప్యం కావడంపై మరోసారి ఇటువంటి పరిస్థితులను తలెత్తకుండా సకాలంలో చెత్త సేకరణ చేపట్టాలన్నారు. వివిధ డివిజన్లో కాలువల్లో ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేపట్టాలన్నారు. చెత్తనిర్వహణ పనులను శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వేకువజామునే విధులకు హాజరై చెత్తను సకాలంలో తరలించేలా చూడాలన్నారు. ప్రతి పారిశుద్ధ కార్మికుడు అప్రాన్ వేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగర సుందరీకరణలో భాగంగా ప్రజలు చెత్త నిర్వహణకు సహకరించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని నగరపాలక సంస్థ సిబ్బందికే చెత్తనందించాలన్నారు. హోటల్ నిర్వాహకులు రెస్టారెంట్లు నిర్వాహకులు విధిగా డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. మూడు ట్రిప్పులు తిరగాల్సిందే : నగరపాలక సంస్థ పరిధిలో ఉండే చెత్త ట్రాక్టర్లు, వాహనాలు నిర్దేశానుసారం చెత్తను కంపోస్టుకు తరలించాలన్నారు ప్రధానంగా చెత్త ట్రాక్టర్లు మూడు ట్రిప్పులు చెత్తను కంపోస్టుకు తరలించాలన్నారు. ప్రతి కార్మికుడు తప్పకుండా అప్రాన్ ధరించవలెను లేనియెడల డ్యూటీకి అవసరం లేదని తెలియజేయడమైనది. మున్సిపల్ వర్కర్ పని చేస్తున్నాడంటే ప్రజల్లో ఒక గుర్తింపు ఉంటుంది. ప్రతి కార్మికుడు గుర్తుపెట్టుకోవాల్సింది, చెత్తకుప్పలను కాల్చడం మన ఆరోగ్యానికి హానికరం, కావున నగరంలో చెత్తకుప్పలు కాల్చే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలలో భవిష్యత్తులో చెత్త కాల్చకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని, సంబంధించిన అదికారులకు ఆదేశించారు కమిషనర్ వెంట ఎమ్ హెచ్ ఓ బిఎల్ నరసింహ, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులున్నారు.





# కొత్త ఇంటికి శుభారంభం, చైర్మన్ గౌతమి సోమశేఖర్ సందర్శనతో వేడుకకు మరింత శోభ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని వి హెచ్ పి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గృహ యజమాని వెంకటరమణ కి వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి గొని పాతిరెడ్డి గురువారం తెలిపారు. ఆ యూనియన్ నాయకులు తో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి చేపట్టాల్సిన వేతన పునరవ్యవస్థీకరణ, ఆరు నెలలకు ఒకసారి మంజూరు చేయాల్సిన కరువు భత్యం (డీఏ) సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, 12వ పీఆర్సీకి చైర్మన్ నియామకం చేయకపోవడం, నాలుగు డీఏలు పెండింగ్లో ఉంచడం వల్ల ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన వారికి ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, సరెండర్ లీవులు ఏడాదికిపైగా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. దాదాపు రూ.25 వేల కోట్ల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాల వ్యవస్థలో అనవసర మార్పులు చేయడం విద్యాభివృద్ధికి మంచిది కాదని అన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై యాప్ అప్లోడింగ్, ఇతర పరిపాలనా భారం తగ్గించాలని కోరారు. టెట్ నోటిఫికేషన్కు ముందే నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# పశుపోషకులకు 24 గంటలు సేవలు అందించాలి

### పట్టణంలో పశువైద్యశాలలో జేడీ డాక్టర్ పి. ప్రేమ్‌చంద్ ఆదేశాలు పశుపోషకులకు నాణ్యమైన వైద్యసేవలు నిరంతరం

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా సిబ్బంది కృషి చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు పి. ప్రేమ్‌చంద్ స్పష్టం చేశారు. స్థానిక ఏరియా పశువైద్యశాల లో కళ్యాణదుర్గం, బెలుగుప్ప మండలాల పశువైద్య సిబ్బంది, పశు ఆరోగ్య సహాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఉమా మహేశ్వర్ రెడ్డి, కళ్యాణదుర్గం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ టి. కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెక్స్‌డ్ సార్టెడ్ సెమెన్ వినియోగంపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మేలుజాతి ఆడ దూడల ఉత్పత్తి పెరగడం ద్వారా పాడి రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సాంకేతికతను గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించాలన్నారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించి పశువులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండటం తమ బాధ్యత అని గుర్తుచేశారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించిన నెలవారీ నివేదికలను సకాలంలో సమర్పించాలని, ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెండు మండలాలకు చెందిన పశువైద్య సిబ్బంది, పశు ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.



# వివాహ మహోత్సవంలో వైసీపీనేత ఉమామహేశ్వర నాయుడు



**కుందుర్పి(మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కించం పల్లిలో జరిగిన ఓవి వాహ కార్య క్రమానికి వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాదినేని ఉమామహేశ్వరుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వైసీపీ నాయకుడు సురేష్ తన కుమార్తె భావన మరిస్వామి వివాహవేడుక ఆహ్వానం మేరకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వైసీపీ నాయకులతో కలిసి భోజనం విందు ఆరాగించారు.ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ హనుమంతరాయుడు,జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి తలారి సత్తి,రాష్ట్ర ఎస్సీసెల్ నాగరాజు,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఈరాము,వాల్మీకి సంఘం మాజీ డైరెక్టర్ పాలక్షి, సర్పంచ్ లు గంగాధర,మసాల జగన్,ఎంపీటీసీ ఈరన్న,శెట్టూరు మండలం వైసీపీ అబ్జర్వర్ వన్నూరెడ్డి,రాయుడు. మహంతపురం పంచాయతీ కన్వీనర్. దీ + ఈరన్న.వైసీపీ నాయకులు ఓబులేష్, రొడ్డాయా,వడ్డే ఆంజనేయలు,లింగన్న, మసాలా మల్లికార్జున, సోమలింగప్ప, ౹ా+ నాగభూషణ,రమేష్, నాగరాజు,రవిచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు

### నగర అధ్యక్షులు పొదిలి బాబురావుకు తొలి సభ్యత్వం
### అందించిన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విస్తృతస్థాయిలో నమోదు చేయాలని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద వీర మహిళలు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ భవాని రవికుమార్, సీనియర్ నాయకులు లక్ష్మీపతి హాజరయ్యారు. తొలి సభ్యత్వాన్ని జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావుకు జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అందించారు. ఈ సందర్భంగా పలువురు అనంత పౌరులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరించడం పట్ల వరుణ్ హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. సభ్యత్వాల నమోదులో ఉమ్మడి అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ప్రజల నుండి వస్తున్న స్పందన జన సైనికులలో ఎంతో ఉత్సాహాన్ని నింపుతోందని.. గ్రామీణ స్థాయిలో పార్టీ శ్రేణులు పర్యటించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన విధానాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు భవాని రవికుమార్, అంకె ఈశ్వరయ్య, ఆవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, హుస్సేన్ జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, సంపత్, అంజి, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, చిన్న, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మహాలక్ష్మి, శైలజ, మంజుల, శరణ్య, నాయకులు వంశీకృష్ణ, ప్రసాద్, ఉదయ్, హిదాయత్, రమణ, పూల విజయ్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన శింగనమల నేతలు, ఎమ్మెల్యే, ఎడిసిసి ..





**గార్లదిన్నె మేజర్ న్యూస్:** సీఎం క్యాంపు కార్యాలయంలో అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన మర్యాదపూర్వకంగా కలిసిన శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ,ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి , ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం అభివృధి కొరకు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు . అధినేత సానుకూలంగా స్పందించి నెరవేరుస్తారు అని హామీ ఇచ్చారులి .

# కాపు నాడు రొద్దం మండల అధ్యక్షునిగా గాజుల బలిజ నరేష్



**రొద్దం, మేజర్ న్యూస్ :** కాపునాడు రొద్దం మండల అధ్యక్షునిగా లక్షానపల్లికి చెందిన గాజుల బలిజ నరేష్ ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ రాయలసీమ అధ్యక్షుడు పూల పాండురంగ ప్రకటించారు. ఈ సందర్భంగా గాజుల బలిజ నరేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లకు కృషి చేస్తానని వారందరినీ గెలిపించుకుంటామని తెలిపారు. శ్రీ కృష్ణ దేవరాయల జయంతిని ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేద విద్యార్థుల చదువు కోసం ఆదుకుంటామని బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన కాపునాడు రాయలసీమ కోఆర్డినేటర్ తోట నందిని, పెనుగొండ కాపునాడు అధ్యక్షుడు నరేంద్ర రాయల్ కి, కడపల్లి శ్రీనివాసులకు, బలిజ బాంధవులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ధర్మవరపు మురళి జన్మదిన వేడుకలు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి జన్మదిన వేడుకలకు మండల తెదేపా నాయకులు తరలివచ్చి జయప్రదం చేయాలని మండల తెదేపా కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు కార్యకర్తలకు నాయకులకు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత సారధ్యంలో రాప్తాడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క మండల తెదేపా నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేసేందుకు రావాలని వారు కోరారు .



# రైతు విశిష్ట సంఖ్య నమోదుకు నేడు ఆఖరు గడువు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి కంది పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ కంది పంట సాగులో నేలకు అనుకూలంగా ఉండే విత్తనరకాల ఎంచుకోవాలని విత్తన శుద్ధిని పాటించాలని, అలాగే కంది పంటలో అంతర పంటలుగా తక్కువ కాలపరిమితి గల మినుము, పెసర, తృణ ధాన్యాలు, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. సస్యరక్షణ విషయానికి వస్తే కంది పంట లో ముఖ్యంగా ఆకు చుట్టు పురుగు,కాయ తొలుచు పురుగు, మారుకా మచ్చుల, పురుగు నివారణ చర్యలపై వివరించడం జరిగింది.ఇక రైతు విశిష్టత సంఖ్య నమోదు గురించి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 840 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోలేదు. 11 అంకెల ఫార్మర్ యూనిక్ ఐడి నమోదు చేసుకోవడానికి నేడు ఆఖరి వరకు మాత్రమే గడువుగా తెలిపారు. ఇప్పటివరకు నమోదు చేసుకొని రైతులందరూ మీ సమీప రైతు సేవా కేంద్రంలో ఆధార్, భూమి పాస్ పుస్తకం వివరాలతో వెళ్లి త్వరగా నమోదు చేయించుకోవాలని తెలిపారు.ముఖ్య గమనిక ఏమంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే పీఎం కిసాన్ యొక్క తదుపరి విడతల సాయం నిలిచిపో తుందని వారు తెలియజేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని రైతులు ముందు మీ భూమి రికార్డులు సక్రమంగా అప్డేట్ చేయబడ్డాయా లేదా అని నిర్ధారించుకోవాలి, మీ సేవలో మొబైల్ నెంబర్ ఇచ్చి ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి, అలాగే వెబ్ ల్యాండ్ లో మ్యుటేషన్ అప్డేట్ చేయించుకోవాలి, చివరగా నమోదు ప్రక్రియలో ఆటంకాలు రాకుండా ఖాతా సంఖ్యను ముందస్తుగా ధ్రువీకరించు కొని రావాలన్నారు.




# పవన్ కళ్యాణ్ ఆశయాలు.. సిద్ధాంతాల సాధనకు కృషి

### సాదక్ సభ్యత్వాల నమోదుకు కృషి చేయాలి
### జనసేన పార్టీ నాయకులు షేక్ రియాజ్

**కదిరి, మేజర్ న్యూస్:** గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తల భద్రత కోసం, దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచించని విధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు షేక్ రియాజ్ తెలిపారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి అనుకొని ప్రమాదంలో గాయపడిన , చనిపోయిన వారి కుటుంబాలకు కొండంత అండగా, గాయపడిన వారికి వైద్యం నిమిత్తం రూ.30,000 , చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించడం జరిగింది. రాష్ట్ర భవిష్యత్తు కోసం తాను తగ్గి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో 100% స్ట్రైక్ రేట్ తో విజయం సాధించిన అనంతరం పార్టీ కోసం అండదండగా నిలిచిన కార్యకర్తల కోసం జనసేన ఉద్యమి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. గురువారం పట్టణంలోని ఎన్జీవో హోం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ అధ్యక్షతన జనసేన సభ్యత్వ నమోదు పై సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులు హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ షేక్ రియాజ్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తప్పక గ్రామ, మండల , పట్టణ స్థాయిలలో జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్, ఆశయాలను ఇంటింటికీ చేర్చేవిధంగా జనసేన సాదక్ లు కృషి చేయాలని, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మెంబర్ షిప్ లీడర్ షిప్ అవుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో , పార్టీ పదవుల నియామకాల్లో సభ్యత్వం ఉన్న వారికే ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలో గత సంవత్సరం అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన లక్ష్మణ కుటాలని నాయకులు అభినందించడం జరిగింది. సందర్భంగా నే పార్లమెంట్ ఇంచార్జ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ లను జనసేన సీనియర్ నాయకులు, బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు,వీర మహిళలు పాల్గొన్నారు.



# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయకపోతే ప్రజాఉద్యమం తీవ్రతరం

### ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మెచ్చిరి జయ ప్రకాష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రీన్యువల్ చేయకపోతే ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మెచ్చిరి జయప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా అనంత ఉమ్మడి జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద మధ్యతరగతి వర్గాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యముతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ... పేద కుటుంబాలను అమ్మ లా ఆదరిస్తూ వారి జీవితంలో వెలుగు నింపుతున్న సంస్థ ఆర్ డి టి సంస్థ కు విదేశీ నిధులు రాకుండా.. ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఎమ్మెల్యేలు, ఎంపీలకు, మంత్రులు స్పందించి... ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. కేంద్రంతో మాట్లాడి.. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఆఫీసులను, ప్రభుత్వ కార్యాలయాలను ఆడిటీ లబ్ధిదారులతో కలిసి.. దళిత సంఘాల ఆధ్వర్యంలో దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

# పాఠశాల అభివృద్ధికి రూ.25వేలు విరాళం ఇచ్చిన ఏజెన్సీ దంపతులు

### అక్షర దీపానికి అండగా శ్రీనివాస్ మంజులమ్మ
### ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపుతో ముందుకొస్తున్న దాతలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాకొడికి పాఠశాల అభివృద్ధికి 25వేల రూపాయలు మధ్యాహ్న భోజనం ఏజెన్సీ దంపతులు శ్రీనివాసులు మంజులమ్మ చేయూతనందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పాఠశాల లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, బద్దె నాయక్ పాఠశాల అభివృద్ధి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే ఐదు లక్షల విరాళం ఇచ్చి, దాతలు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి చేయూతని అందించాలని ఎమ్మెల్యే పిలుపుతో స్వచ్ఛందంగా దాతలు పాఠశాల అభివృద్ధికి చేతనందిస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహిస్తున్న మంజులమ్మ శ్రీనివాసులు 25వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి విరాళామందించి మానవత్వం చాటుకున్నారు. నిత్యం విద్యార్థులకు రుచికరమైన భోజనం చేస్తూ, విద్యార్థుల పాఠశాల అభ్యున్నతకు దంపతులు చేయితన అందించడంతో గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఏజెన్సీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మంజులమ్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలగా మా గ్రామంలో పాఠశాల స్థలం లేక విద్యార్థులు ఎక్కడెక్కడ వెళ్లి చదువుకుం టున్నారని ఆ విషయాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు గమనించి 5లక్షల రూపాయలు విరాళామందించి, గ్రామ అభివృద్ధికి బాటలు వేయడంతో ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపుతో ఆకర్షణీతులై 25వేల రూపాయలు పాఠశాల అభివృద్ధి పనులకు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎండిఎం ఏజెన్సీ దంపతులకు ఘన సన్మానం చేశారు.



# దేవాదాయ భూముల్లో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను తొలగించొద్దు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం పరిధిలోని వీరభద్రయ్య కాలనీ, కెవిఎస్ నగర్, గిరి ప్రసాద్ కాలనీ, విరుపాక్షి నగర్ తదితర కాలనీలలో దేవాదాయ శాఖకు చెందిన భూములలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న.. పేదలకు దేవదాయ శాఖ అధికారులు నోటీసులు ఇళ్లను ఖాళీ చేయాలని చెబుతున్నారని, ఇళ్లను ఖాళీ చేయించకుండా పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ. జగదీష్ అమరావతిలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఆయా ప్రాంతాలలో నివాసముంటున్నారు. ప్రభుత్వం వారికి రోడ్లు విద్యుత్ దీపాలు మురికి నీటి కాలువలు మంచినీటి సదుపాయం ఇంటి పన్నులు అన్నీ కూడా కట్టించుకున్నారని, ఖాళీ చేయమనడం సమంజసం కాదని, ఆయా కాలనీలలో నివాసం ఉంటున్న నిరు పేదలు సుమారు 500 కుటుంబాలు ఆయా కాలనీలలో నివాసముంటున్నారని, పక్కాగృహాలుకూడా నిర్మించుకున్నారని, వారికి బ్యాంకులు కూడా రుణ సౌకర్యం కల్పించింది కాబట్టి వారిని నిరాశ్రయులను చేయకుండా ప్రభుత్వమే దేవాదాయ శాఖకు కొంత మొత్తం చెల్లించి వారికి పట్టాలు మంజూరు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ని బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి, జగదీష్ కలిసి వినతి పత్రం అందజేశారు. బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి దండువారిపల్లి రామకృష్ణ తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు పొడరాళ్ల రవీంద్ర తదితరులు కలిసి మంత్రులను కోరారు. మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశంపై ముందుగానే కమిటీ కొనసాగుతున్నది దానిలో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



# మీనుగ, గొర్ల గిడ్డి వారి వివాహంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు..



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రం యందు ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు పాలు ఈశ్వరయ్య, లక్ష్మీదేవి, వీరి ఏకైక పుత్రిక శ్రీ విద్య వివాహ వేడుకలు గురువారం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నందు వివాహ శుభకార్యం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలు అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులు ప్రజా సంఘాల పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెండ్లి కుమార్తె శ్రీవిద్యను, పెండ్లి కుమారుడు సురేంద్రను ఆశీర్వదించి వివాహ మహోత్సవం పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో,వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఆయనతోపాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, లక్ష్మన్న, ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, వి హెచ్ పి ఎస్, జిల్లా నాయకులు కలగళ్ల ముత్యాలు,విహెచ్పిస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు, వైయస్సార్సీపి దళిత నాయకులు, ఎర్రి నాగప్ప, కమ్మూరు ఎల్సీ సంగప్ప, కుంటెప్ప గారి వన్నూరప్ప, సిఎస్ఐ సెంటర్ నిర్వాహకులు వెంకటేశులు, విలేకరుల ఆంధ్రప్రభఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు చకారి ఎర్రిస్వామి, ఆంజనేయులు ఎంఎంఎస్ నాయకులు పరమేష్ నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు..

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదుకు కేవలం 2రోజులు మాత్రమే గడువు

**గుడిబండ మేజర్ న్యూస్:** రైతులు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పొందాలన్నా ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోవడం తప్పనిసరి అంటూ గుడిబండ వ్యవసాయ అధికారి వీర నరేష్, తెలుపుతూ గుడిబండ మండలం లోని రైతులందరికీ తెలియజేస్తూ ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం నుంచి అందించే వివిధ పథకాలు అనగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, మొదలగు పథకాలు పొందాలంటే రైతులు అందరూ కూడా తప్పనిసరిగా 11 అంకెల ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందవలసి ఉంది.గుడిబండ మండలంలో మొత్తం 1700 మంది రైతులు ఇంకా ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ నెంబర్ లేని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచిస్తూ ఏపీ ఎఫ్ ఆర్ నందు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గాను ఈనెల 28-02-2026 చివరి తేదీ రైతులు నమోదు చేసుకోవడానికి ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉంది కావున రైతులందరూ కూడా రైతు సేవా కేంద్రం అధికారిని సంప్రదించి ఏపీ ఎఫ్ ఆర్ నందు నమోదు చేసుకుని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నీ కూడా పొందడానికి అర్హులు ఫార్మర్ ఐడి తప్పనిసరి ఉండాలి కనుక రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు.



# మాజీ సీఎం జగన్ రెడ్డిని కలిసిన ఉరవకొండ యువనేత ప్రణయ్ రెడ్డి, ఆమిద్యాల రాజేష్.



**కూడేరు మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వైయస్సార్సీపి యువ నేత రాయలసీమ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వై ప్రణయ్ రెడ్డి, బెంగళూరులో గురువారం, విమానశ్రయమందు మర్యాదపూర్వకముగా కలిసి మాట్లాడడం జరిగినది. ప్రణయ్ రెడ్డి వెంట ఆమిద్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందడుగు.. ఎమ్మెల్యే కాలవ

**అనంతపురం మేజర్ న్యూస్ :** స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలుగా పేర్ల మార్పు బిల్లు రాష్ట్ర ఉజ్వల అభివృద్ధికి దోహదపడటంతో పాటు యావత్తు రాష్ట్ర ప్రజానీకాన్ని స్వర్ణాంధ్ర లక్ష్య సాధన దిశగా ఆలోచింపచేస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సచివాలయాలుగా.. మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బిల్లును ఆయన బలపరిచారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.. ఓ పటిష్టమైన ముందస్తు ప్రణాళికతో స్వర్ణాశీర్థ విజన్ 2047 ఉన్నతమైన లక్ష్యాలతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులుగా పేరు మార్చడం వెనుక ఒక ఉన్నతమైన లక్ష్యం ఉందని వివరించారు. వచ్చే 10, 20 సంవత్సరాలకు నిర్దిష్టమైన ప్రణాళికలతో పరిపాలన సాగించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు. విజన్ 2020 అన్నా, ఈరోజు 2047 అన్నా గుర్తు వచ్చేది చంద్రబాబు నాయుడేనని పేర్కొన్నారు. వికసిత భారత్ భాగంగా వికసిత ఆంధ్రప్రదేశ్ లేదా స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేయటానికి దోహద పడతాయన్నారు. ప్రభుత్వంతో పాటు అన్ని వర్గాల ప్రజలను ప్రయాణింపచేయటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈరోజు సచివాలయ వ్యవస్థని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నిచోట్ల అవసరం లేని పోస్టుల్లో ఎక్కువమంది కొనసాగుతుండగా, ప్రాధాన్యత పోస్టుల్లో తక్కువ మంది ఉంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ మంది అవసరం అవుతుండగా పట్టణ ప్రాంతాల్లో వెటర్నరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ల అవసరం పెద్దగా ఉండదన్నారు. రాయలసీమలో హార్టికల్చర్ ఎక్కువగా ఉందని, ఇక్కడ ఉద్యానవనాల సాగు అధికంగా ఉన్న సచివాలయాల్లో సాంకేతిక సలహాలు ఇచ్చే సిబ్బంది చాలా అవసరమన్నారు. ఆ విధంగా ఆయా సచివాలయల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సిబ్బంది నియామకాల్లో అవసరమైన మార్పులు చేయాల్సి ఉందన్నారు. దానివల్ల ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడానికి వీలవుతుందన్నారు. ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర సాధన కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రత్యేకంగా పది సూత్రాల కార్యక్రమం, పి4 విధానాలను చురుగ్గా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మార్చాలన్న , ఆదర్శవంతమైన పరిపాలనతో సంతోషదాయకమైన సంపద సృష్టించే విధంగా రాష్ట్రం తయారు కావాలనే ఆయన సంకల్పం నెరవేరాలంటే అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి సంకల్పంతో చేస్తున్న ఈ ప్రయత్నాన్ని సంపూర్ణంగా సమర్థిస్తున్నట్లు కాలవ ప్రకటించారు.

# అనంతపురము ఇన్నోవేషన్ హబ్‌లో స్థాపించిన తొలి స్టార్టప్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జేఎన్టీయూఏ విద్యార్థి రూపొందించిన వన్ స్టాప్ హెల్త్ కేర్ సొల్యూషన్ అంబిగో స్టార్టప్ ను అనంతపురంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. ఇది ఆర్టీఐహెచ్‌లో స్థాపించబడిన తొలి స్టార్టప్ కావడం విశేషం. కార్యక్రమానికి జేఎన్టీయూఏ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, ముఖ్య అతిథిగా హాజరై అంబిగోను ప్రారంభించారు. ప్రముఖ అధ్యాపకులు, పరిశ్రమ రంగ ప్రతినిధులు, ఇతర అతిథుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆర్టీఐహెచ్ సీఈఓ డా. డి. హఫీజ్ బాషా, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. బి. అజిత, ఈఈఈ విభాగాధిపతి డా. రామశేఖర రెడ్డి (జేఎన్టీయూఏ-సీఈఏ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి. శోభా బిందు, మాజీ ప్రొఫెసర్ వి. శంకర్ తదితరులు పాల్గొన్నారు. అంబిగో యాప్‌ను జేఎన్టీయూఏ అనంతపురానికి చెందిన బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థి సాయి కుమార్ నాయక్ అభివృద్ధి చేశారు. తన కుటుంబంలో జరిగిన ఒక దురదృష్టకర సంఘటన ఈ యాప్‌కు కారణమైంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తన బంధువు ప్రాణాలు కోల్పోవడం ఆయనను ఎంతో కలిచివేసింది. సమయానికి అంబులెన్స్ వచ్చి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదేమో. ఇంకెవరూ ఈ బాధ అనుభవించకూడదనే ఉద్దేశంతోనే ఈ యాప్‌ను రూపొందించానని సాయి కుమార్ తెలిపారు. ప్రజలకు సమయానికి సేవలు అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆయన అన్నారు. అంబిగో యాప్ ద్వారా అత్యవసర, సాధారణ అంబులెన్స్ సేవలను బుక్ చేసుకోవచ్చు. అలాగే రోజువారీ ప్రయాణాల కోసం ఆటోలు మరియు కార్లను కూడా బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్య సేవలు, ప్రయాణ సేవలను ఒకే వేదికపై అందించడం ఈ యాప్ ప్రత్యేకత. ఈ స్టార్టప్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2026లో అంబిగో స్టూడెంట్ ఇన్నోవేటర్ అవార్డును గెలుచుకుంది. అలాగే స్టార్టప్ ఇండియా కార్యక్రమంలో కూడా గుర్తింపు పొందింది. ప్రస్తుతం అంబిగోలో 10 అంబులెన్సులు నమోదు అయ్యాయి. 60 మంది శిక్షణ పొందిన డ్రైవర్లు సేవలు అందిస్తున్నారు. దాదాపు 40 మంది కార్ ఆపరేటర్లు ఈ ప్లాట్‌ఫారమ్‌లో చేరారు. అనంతపురంలో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్ట్‌కు మంచి స్పందన లభించింది. త్వరలో ఆసుపత్రి టోకెన్ బుకింగ్, ల్యాబ్ పరీక్షలు, మందుల ఆర్డర్, ఇంటి వద్ద వైద్య సేవలు వంటి సదుపాయాలను కూడా అంబిగో అందించనున్నట్లు తెలిపారు.





జేఎన్టీయూఏ ఆర్టీఐహెచ్‌లో అంబిగో ప్రారంభం..



## మార్కెట్ డైరెక్టర్ కుబేర యాదవ్ అన్నదానం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మల్లిపల్లి గ్రామం భక్తి రసంతో మునిగిపోయింది. శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పెద్దలు యువత భక్తులు సన్నద్ధమయ్యారు. ఈలాంటి పవిత్ర వేడుకలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదర్శంగా నిలుస్తుండగా, ఎమ్మెల్యేను ఆదర్శంగా తీసుకొని కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర యాదవ్ భక్తి భావంతో ముందుకొచ్చి మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విశేషం. మొదటి రోజు వేదమంత్రాల నడుమ పండితుల పర్యవేక్షణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. మొదటి రోజు గణపతి పూజ, హోమాలు, రెండో రోజు యాగశాల కార్యక్రమాలు, మూడవరోజు మహా కుంభాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించనున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచనలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, భక్తులకు మూడు రోజులపాటు నిరంతర అన్న దానం నిర్వహించేందుకు, కుబేర యాదవ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తి,సేవ రెండు కలిసి ఏమైనా ధర్మం అన్న భా వనతో కుబేరయాదవ్ ఈ కార్యక్రమానికి తన వంతుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చారని శ్రీకృష్ణ ఆలయ కమిటీ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి కాకుండా మండలంలోని వ్యక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. మల్లేపల్లి శ్రీకృష్ణ ప్రతిష్టాపన వేడుక భక్తి, సేవా భావానికి నిదర్శంగా నిలుస్తుందని కమిటీ సభ్యులు తెలియజేశారు .

### మండలంలోని చెరువుల్లో కృష్ణా జలాలను నింపి

## రైతులను ఆదుకోండి

– ఎంపీపీ ఈరన్న



**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 26:** మండలంలోని రైతులు పూర్తిగా బోరుబావి మీద ఆధారపడిన వక్క మరియు తమలపాకు తోటలు ఉన్నాయని, కరువు కాటకాలకు నిలయమైన అమరాపురం మండలం రైతులకు ద్వారా కృష్ణ జలాలను నింపి రైతాంగం మరియు ప్రజలను ఆదుకోవాల్సిందిగా కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులను అమరాపురం మండలం ఎంపీపీ ఈరన్న కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల బోరు బావులలో నీటిమట్టం తగ్గడంతో తోటాను కాపాడుకోవడానికి రైతన్నలకు కష్టం అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలానే అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను తీసుకురావడానికి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ప్రయత్నించడంలో భాగంగా రెండుసార్లు ఆలదపల్లి వరకు కృష్ణా జలాలు తాకినట్టు తాకి హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ నియోజకవర్గానికి వెళ్లిపోయాయని, ఇప్పటికే మనకి వచ్చి ఉండే నీళ్లు ఆ నియోజకవర్గానికి మళ్ళింపు చేశారని గుర్తు చేశారు. నీ కృషి ద్వారా సత్వరమే అమరాపురం మండలం చెరువులకు కృష్ణ జలాలను తీసుకురావడానికి కృషి చేయాలని దీని ద్వారా మా ప్రాంత రైతుల యొక్క ప్రధాన పంటలైన ఒక్క తమలపాకు దాని మల్బరీ పత్తి వివిధ పంటలను సాగు చేసే రైతులకు నీళ్ళు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఇప్పుడు ప్రస్తుతం నడుస్తున్న బోర్లలో నీళు వస్తున్నట్టు వస్తూ వస్తూనే బోర్లలో నీళ్లు నిలిచిపోతున్నాయని అవి కొనసాగాలంటే రైతులకు చెరువు కొన్ని నీళ్లు అందించి తీరాలన్నారు. వేసవికాలం మొత్తం త్రాగునీరు సమస్యతో మొదలుకొని రైతులు మునుగడ ముందుకు సాగాలి అంటే కచ్చితంగా కృష్ణ జలాలను పక్క నియోజకవర్గాలకు మళ్ళించకుండా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు గట్టి చొరవ తీసుకొని మండలంలోని రైతులను కృష్ణ జిల్లాలోనూ చెరువులకు నింపి ఆదుకోవాలని ఎంపీపీ ఈరన్న కోరారు.

### ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో

## ధర్నా కార్యక్రమం

– పి ఆర్ సి కమిషన్‌ను వెంటనే ప్రకటించాలి
–ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ డిమాండ్

**మడకశిర, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సి తో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలని అవలంబిస్తూ ఉపాధ్యాయులను మోసం చేస్తోందని రాష్ట్ర ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఈనెల 26,27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏపీపీఎఫ్ జిల్లా కార్యదర్శి లతా రామకృష్ణ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఆ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేడు ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందని మండిపడ్డారు.. జులై 2023 నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్ను కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలన్నారు.. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం





ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు లతా రామకృష్ణ, ఎంజారప్ప మాట్లాడుతూ, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను ప్రభుత్వం పరిష్కరించి నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలన్నారు ,ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలన్నారు., కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు. 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ వర్తింపజేయాలని, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు., పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వ యాపులు భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలన్నారు. పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు మునిసిపల్ ఉపాధ్యాయులనే ఎంఈవోలుగా నియమించాలన్నారు. ఉపాధ్యాయ పెన్షనర్లకు 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ కు ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జయరాం రెడ్డి, రఘు నాథరావు, తిప్పే స్వామి, బసవలింగప్ప, సీనియర్ నాయకులు గవ్వల రామకృష్ణ, రంగన సుబ్రహ్మణ్యం, ఏపీ ఎన్జీవో కార్యదర్శి హరి, మడకశిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధార్థ, రవి ప్రసాద్, అమరాపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయప్ప,అశోక్, గుడిబండ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్, బంగారు లింగ, రొళ్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, ఆంజనేయులు, ఆగలి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేష్, ప్రశాంత్, సీనియర్ నాయకులు సాయి, శివ బాల, మురళి రఘువీర్, సోమశేఖర్, వెంకటేశ్వర్లు, మహేష్, గోవిందప్ప, పుష్పలత, రమాదేవి, భాగ్యలక్ష్మి, రంగలక్ష్మి, రామలక్ష్మి, హేమలత,అనిత, నాగరాజు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పంట ఉత్పత్తులకు 'ధ్రువీకరణ'తోనే

## అధిక లాభాలు

మేడాపురం, వెల్దుర్తి గ్రామాల్లో ఇండియన్ గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ బృందం క్షేత్రస్థాయి పరిశీలన



**చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్) :** రైతులు పండించే పంటలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన గుర్తింపు లభించినప్పుడే మార్కెట్‌లో అధిక ధర లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా ఎవాల్యుయేటర్ బి. వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మేడాపురం మరియు వెల్దుర్తి గ్రామాల్లో ఇండియన్ గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ సర్టిఫికేషన్ కోసం నమోదు చేసుకున్న రైతుల పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. **మితంగానే ఎరువుల వినియోగం:** రసాయన ఎరువులు, పురుగు మందులను వ్యవసాయ అధికారుల సిఫార్సు మేరకు మాత్రమే వాడాలి.

**ఆరోగ్యంపై ప్రభావం:** అధిక మోతాదులో పురుగు మందులు వాడితే, పంట ఉత్పత్తుల్లో మిగిలిపోయే విష అవశేషాల వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ధ్రువీకరణతో ప్రయోజనం:** సేంద్రీయ మరియు ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో పండించిన పంటలకు ఆంధ్రప్రదేశ్ సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రం పొందితే, వాటిని మంచి ధరకు విక్రయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది మహిత, హాసిక మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. అధికారులు పొలాల్లో సాగు పద్ధతులను పరిశీలించి, రైతులకు అవసరమైన సలహాలు అందించారు.

## వివాహానికి హాజరైన వైస్సార్సీపీ నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండకింద తండా గ్రామానికి చెందిన కవితాబాయి, మురళి నాయక్ ల వివాహానికి గురువారం హాజరై వధువు కవితాబాయికి రూ.10వేలు పసుపు, కుంకుమ, చీర అందించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చిట్టి బాల ఆది నారాయణ రెడ్డి, రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు డుంగవత్ రమేష్ నాయక్, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేందర్ నాయక్, మంగే నాయక్, నాగరాజు నాయక్, శీను నాయక్, చంద్ర నాయక్, వెంకటేష్ నాయక్, సురేంద్రనాయక్, సల్లప్ప నాయక్, తదితరులు ఉన్నారు.